https://www.sreechakranews.com

# శ్రీచక్ర



SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 236 | కర్నూలు | బుధవారం, 10 జనవరి 2024 | పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# తప్పుల తడకగా.. ఓటర్ల జాబితా

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు
- సమగ్ర జాబితాను రూపొందించాల్సిందే
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ
- ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన బాబు, పవన్

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర అధికారులు పట్టించుకోలేదని ఎన్నిక సంఘానికి టీడీపీ, జనసేన అధినేతలు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఈసీతో సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని జాబితా సరిచేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు... రాష్ట్రంలోని ఓటర్ల లిస్టులో జరుగుతున్న అక్రమాలు, ఎన్నికల సిబ్బంది నియామకంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు జరిగినట్టు కూడా పక్కాగా జరిగాయి. ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలని సూచించారు. అన్నింటినీ విన్న ఈసీ సభ్యులు... ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా పని చేస్తామన్నారు. అవసరమైతే సెంట్రల్ పోలీసు అబ్జర్వర్‌లను పంపించారని చంద్రబాబు రిక్వస్ట్ పెట్టారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సి ఉందని ఒక్క దొంగ ఓటు ఉన్న ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోర్టుకైనా వెళ్లి తప్పు చేస్తే వారికి శిక్ష పడే వరకు నిద్రపోమన్నారు. ఈసీ సభ్యులు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారని అన్నారు. కచ్చితంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపినట్టు వివరించారు. అన్ని విషయాలు చాలా స్పష్టంగా వివరించామని... తమ వాదనను సుదీర్ఘంగా వివరించామన్నారు. - శ్రీచక్ర, విజయవాడ

2

## తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా ఎన్నికలు

- ఓటర్లు అక్కడా ఇక్కడా ఓటేయకుండా చర్యలు
- కేంద్ర ఎన్నికల సంగానికి వైసీపీ ఫిర్యాదు
- జనసేనకుకు ఆహ్వానంపై విజయసాయి అభ్యంతరం

2



## దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

- జస్టిస్ బాలకిషన్ కమిషన్‌కు ప్రభుత్వం సూచన
- జగన్ పాలనలో పేదరికం తగ్గిందన్న మంత్రి నాగార్జున

అమరావతి, జనవరి9(శ్రీచక్ర) :

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాల కిషన్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీకి కోరామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతికి ఎలా పని చేస్తుందో వివరించామని చెప్పారు. గతంలో దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎస్సీలు గతంలో సామజిక అసమానతలను ఎదుర్కొనేవారు. సామాజిక పరిస్థితుల దృష్ట్యా వారు మతం మారారు. మతం మారినా ఇంకా ఎస్సీలతోనే కలిసి జీవిస్తున్నారు. జైనులుగా బుద్దులుగా మారిన ఎస్సీలు ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల లబ్ధి పొందుతున్నారు. ఎస్సీలకు ఈ నాలుగేళ్లలో రూ.58 వేల కోట్లు ఖర్చు చేశామని మేరుగ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏపీలో 12 శాతం ఉన్న పేదరికం 6 శాతానికి తగ్గిందని, సీఎం జగన్ లోతైన ఆలోచనాసరళి సత్ఫాలితాలను చూపిస్తోందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ స్కీమ్‌లను రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాలకృష్ణ కమిటీ ప్రశంసించినట్లు తెలిపారు. చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కమిటీ సభ్యులు మెచ్చుకున్నట్లు చెప్పారు. 'ప్రతిపక్షాలు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయి. చంద్రబాబు మరోసారి అధికారం కోసం అర్రులు చాస్తున్నారు. బడుగు బలహీ వర్గాలను సీఎం జగన్‌కు దూరం చెసేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఒక్క కార్యక్రమం చంద్రబాబు గతంలో చేయలేదని మంత్రి విమర్శించారు. మేధావులు జగన్ పాలనను మెచ్చుకుంటున్నారు. 175 నియోజక వర్గాల్లో చంద్రబాబు అభ్యర్థులను పెట్టలేకపోతున్నారు. పవన్ కళ్యాణ్‌కు స్థిరత్వం లేదు. 2014లో టీడీపీతో కలిసి పనిచేసిన పవన్ కళ్యాణ్ ఆ తర్వాత తండ్రీ కొడుకులు అవినీతి పరులని స్వయంగా చెప్పాడు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ త్వరలో ఆవిష్కరించనున్నారు.

## రాజ్యసభకు ముగ్గురు వైసీపీ అభ్యర్థుల ఖరారు

- ఒక ఎస్సీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయం
- త్వరలో పేర్లను వెల్లడించనున్న వైఎస్సార్‌సీపీ

అమరావతి, జనవరి9(శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాలకు వైఎస్సార్‌సీపీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ మేరకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరేళ్ల కింద రాజ్యసభకు ఎంపికైన వారిలో వైఎస్సార్‌సీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్‌లు ఉన్నారు. వీరి పదవీ కాలం త్వరలో ముగియనుండడంతో మూడు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ప్రస్తుత సమీకరణాల మేరకు మూడు స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలిచే అవకాశం ఉంది. ఖాళీ అయ్యే వారి స్థానంలో ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసిన సీఎం జగన్.. వారిలో ఒక ఎస్సీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. గతంలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో బీసీలకు పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీ.. ఈ సారి ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరిని ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేసినట్టు తెలిసింది. త్వరలో ముగ్గురు పేర్లను వైఎస్సార్‌సీపీ ప్రకటించనుంది.

## సంగీత దర్శకుడు రషీద్ ఖాన్ కన్నుమూత

ముంబై, జనవరి9(శ్రీచక్ర) :

సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ సంగీత దర్శకుడు రషీద్ ఖాన్(55) కన్నుమూశారు. గతనెల కోల్‌కతాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రొస్టేట్ క్యాన్సర్‌కు చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌లో జన్మించిన రషీద్ ఖాన్ జబ్ వి మెట్ అనే బాలీవుడ్ చిత్రంలోని ఆవోగే జబ్ తుమ్ అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కాగా.. కళారంగంలో ఆయన సేవలకు గానూ భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం, 2006లో సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. 2022లో పద్మభూషణ్ అవార్డ్ ప్రదానం చేసింది.

## నేరాలు జరక్కుండా చూసేందుకే చట్ట సవరణ

- భూ వివాదాలు రాకుండా ల్యాండ్ టైటిల్ యాక్ట్
- మీడియా సమావేశంలో మంత్రి ధర్మాన వివరణ

అమరావతి, జనవరి9(శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ వివాదాలను లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వివాదంపై రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పందించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన సర్వే పూర్తి అయిన తర్వాత నోటిఫైడ్ చేస్తామన్నారు. స్టేక్ హోల్డర్స్ ఇచ్చిన అభిప్రాయాలను తీసుకొని రూల్స్ తెస్తాం అన్నారు. ఇది వరకే పలు పిల్స్ హైకోర్టులో



పడ్డాయి. హైకోర్టు ఇచ్చే డైరెక్షన్స్ కూడా అమలు చేస్తామని ప్రకటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో అందరి అభిప్రాయాలను గౌరవిస్తామని మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. రెవిన్యూ అధికార వ్యవస్థలో లోపాలు ఉన్నాయని, అవినీతి ఉందని ఇలాగే వుండిపోతే ఎలా అని ప్రశ్నించారు. దేశంలో, ప్రపంచంలో ఉన్న అత్యుత్తమ టెక్నాలజీని ఉపయెగించుకొని సమగ్రంగా సర్వే చేస్తాం అని స్పష్టం చేశారు.

## జగన్‌ది భస్మాసుర హస్తం

- రాయలసీమను రాళ్లసీమగా మార్చాడు
- నీళ్లు ఇవ్వని సీమద్రోహి జగన్
- రాయలసీమ రైతాంగం కోసం కృషి చేసిన ఘనత మాదే
- భూరికార్డులతో జగన్ భూములు కొట్టేసే యత్నం
- రాతియుగం కావాలో..స్వర్ణయుగం కావాలో తేల్చుకోండి
- ఆళ్లగడ్డ సభలో జగన్‌పై చంద్రబాబు నిప్పులు

2

# జగన్‌ది భస్మాసుర హస్తం

- రాయలసీమను రాళ్లసీమగా మార్చాడు
- నీళ్లు ఇవ్వని సీమద్రోహి జగన్
- రాయలసీమ రైతాంగం కోసం కృషి చేసిన ఘనత మాదే
- భూరికార్డులతో జగన్ భూములు కొట్టేసే యత్నం
- రాతియుగం కావాలో..స్వర్ణయుగం కావాలో తేల్చుకోండి
- ఆళ్లగడ్డ సభలో జగన్‌పై చంద్రబాబు నిప్పులు

**నంద్యాల,జనవరి9(శ్రీచక్ర) :**

జగన్ ప్రజలపై భస్మాస్మసురుడి హస్తం పెట్టాడని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. రాయలసీమకు నీరు ఇవ్వాలని ముచ్చుమర్రి లిఫ్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశానని, కానీ సీమకు నీళ్లు ఇవ్వని జగన్ రాయలసీమ ద్రోహి అని విమర్శించారు. 350 టీఎంసీలు రాయలసీమకు ఇవ్వాలని నా కల. గోదావరి నీళ్లు బానకచెర్ల హెడ్ రెగ్యులేటర్ తీసుకురావాలని నా ఆలోచన. గోదావరి నీళ్లు బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ కు తీసుకొచ్చి అక్కడ నుంచి రాయలసీమకు తరలిస్తే సీమ సస్యశ్యామలం అవుతుంది. భూమి పాసు పుస్తకాలపై జగన్ బొమ్మలు వేశారు.జగన్ బొమ్మల పిచ్చోడు. మీ ఆస్తికి మీరే వారసులు. కానీ జగన్ భూ రికార్డులు తారుమారు చేసి భూములు కొట్టేయాలని చూస్తున్నాడని మెచ్చరించారు. ఆళ్లగడ్డ బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైసీపీది రాతియుగమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణయుగం వైపు నడుస్తారో.. రాతి యుగం వైపు నడుస్తారో ఆలోచించాలని ప్రజలను చంద్రబాబు కోరారు. నందికొట్కూరులో విత్తనాల సరఫరా యూనిట్‌ను, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కును జగన్ ధ్వంసం చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. '325 కోట్లతో జైన్ ఇరిగేషన్‌ను స్థాపించాను. 15 నెలల్లో ఓర్వకల్లు ఎయిర్ పోర్టును పూర్తి చేసిన ఘనత టీడీపీదే. 6 వేల కోట్లతో ఓర్వకల్లులో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కు ఏర్పాటు చేశాను. జగన్ స్నేక్ లా కుట్టి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. రాయలసీమను రత్నాల సీమ కావాలని ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మిస్తే నిరుద్యోగం సమస్య ఉండదు. టీడీపీ అధికారంలోకి రాగానే అలగనూరును పూర్తి చేస్తాను. ఎన్ఎస్‌జీ భద్రతతో అంగళ్ల దగ్గర పర్యటిస్తుంటే నేను దాడి చేశానని నాపై కేసు పెట్టారు. ఆటో మొబైల్ హబ్ గా చేయాలని చూశాను. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేస్తాను. నిరుద్యోగంలో మనం చివర్లో ఉన్నాం. మూడు నెలలు టీడీపీ జనసేన జెండాలు పట్టి జన చైతన్యం తీసుకురండి. మీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ. వైసీపీ ఎమ్మెల్యేలు దోపిడీ దొంగలుగా మారారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నాశనం అయ్యాయని చంద్రబాబు విమర్శించారు. 'వైసీపీ మంత్రులది సామాజిక యాత్ర కాదు. మోసాలయాత్ర. బీసీ బిడ్డను పెట్రోలు పోసి తగల బెట్టారు. నంద్యాలలో అబ్దుల్ సలాం వేధింపులు తాళలేక రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకుంటే జగన్ కనీసం పరామర్శించలేదు. జగన్ పాలనలో ఎవరికి రక్షణ లేదు. సామాజిక కేటరైజేశన్ ను ప్రధాని కూడా సమర్థించారు. జనం వదిలిన బానం ఎక్కడ తిరుగుతోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి నా మిత్రుడు. గతంలో ఇద్దరు కలసి తిరిగాం. 1983లో రాజకీయ విరోధులం అయ్యాం. వైఎస్ రాజశేఖరరెడ్డి.. వివేకానంద రెడ్డి రామలక్ష్మనులుగా ఉండేవారు. సునీత తన తండ్రిని చంపారని కేసులు పెట్టారు. షర్మిల రాజ శేఖర్ రెడ్డిని చంపారని కేసులు పెట్టినా ఆశ్చర్య పోవాల్సిందే. రిలయన్స్ వాళ్లు చంపారని రిలయన్స్ ఆస్తులపై దాడులు చేయించారు. ఆ తర్వాత నన్ను విమర్శించారు. ఇప్పుడు వాళ్ళకు కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి మంచి నగరంగా తీర్చుదిద్దుతా. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొచ్చే బాధ్యత నాది. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలు తీసేస్తాడంట. మీరేమీ భయపడకండి. మీకు అండగా ఉంటానని భరోసా ఇస్తున్నా. పాన్యం ఎమ్మెల్యే జగన్నాథ గట్టును కొల్లగొట్టారు. నంద్యాల సండే ఎమ్మెల్యే హైవేను మార్చేసి తన భూముల ధరలు పెంచుకున్నాడు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వెంచర్ల రెడ్డిగా మారారు డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాత సినిమాల్లో నాగభూషణం లాగా పిట్ట కథలు చెప్పి జనాన్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వాళ్లు ప్రజలకు అవసరమా?. టీడీపీ అధికారంలో రాగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తా. రా కదలిరా ప్రోగ్రాంకు వచ్చిన జనాన్ని చూస్తుంటే 25 ఏళ్ల క్రితం ఆళ్లగడ్డలో జరిగిన బహిరంగ సభ గుర్తుకొస్తుంది. ఆళ్లగడ్డకు వచ్చిన ప్రజలను చూస్తుంటే నంద్యాల జిల్లాలో ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాయం. ఈ జన సునామీ చూసి తాడేపల్లి పిల్లి వణుకుతోంది. ఏపీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు. శ్రీశైలం మల్లన్న, అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి, బ్రహ్మంగారు ఈ పున్య భూమిలో కొలువైనారు. పీవీ నరసింహారావు ఇక్కడ నుంచి పోటీ చేసి రాష్ట్రపతి అయి ఆర్థిక సంస్కరణలు చేశారు. పీవీ నరసింహారావు సంస్కరణలు నేను అమలు చేశాను. జనవరి తొమ్మిది తేదీన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా అయిన రోజు. భూమా నాగిరెడ్డిది కూడా ఈ రోజే పుట్టిన రోజు. నాగిరెడ్డికి ఘాట్ లో నివాళులర్పించాను. స్వర్ణయుగం కావాలని కోరుకుంటున్నానని చంద్రబాబు అన్నారు.

# ధర్నాచౌక్ వద్ద ఉద్రిక్తత

- పోలీసుల మొహరింపుతో ఆందోళన

**విజయవాడ, జనవరి9(శ్రీచక్ర) :**

విజయవాడ ధర్నా చౌక్ లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఘటనా స్థలం వద్దకు పోలీసులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎస్మా ప్రయోగించినా ఆందోళన విరమించని అంగన్ వాడీలను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్ వాడీలు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. విజయవాడ ధర్నా చౌక్ వద్దకు పోలీసుల వాహనాలతో భారీగా బలగాలు చేరుకున్నాయి. ధర్నా చౌక్ ప్రాంతం మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. నోటీసులు ఇచ్చి, వెంటనే శిబిరాలను తొలగించేందుకు ప్రయత్నించారు. పోలీసులు వచ్చారని తెలుసుకుని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున చేరుకున్నాయి.

# విజయసాయి వ్యాఖ్యలు దారుణం

**అమరావతి, జనవరి9(శ్రీచక్ర) :** కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కలిసిన సందర్భంగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయసాయి వ్యాఖ్యల ద్వారా రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రక్రియను సీఎంఓ పర్యవేక్షిస్తుందని తాము చేసిన ఆరోపణలు నిజమని తేలిందని చెప్పారు. తుది ఓటర్ల జాబితా ప్రకటించక ముందే జాబితాలో 95 శాతం బాగుందని విజయసాయి ఎలా చెబుతారని కేశవ్ ప్రశ్నించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో తొలగించాల్సిన ఓట్లు 10 లక్షలు ఉన్నాయని తాము ఫిర్యాదు చేసినట్లు కేశవ్ తెలిపారు. తమ ఫిర్యాదులపైనే ఎన్నికల కమిషన్ తుది జాబితా విడుదలకు సమయం పెంచిందని కేశవ్ చెప్పారు. టీడీపీ ఫిర్యాదుల పైనే ఇప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రానికి రెండు సార్లు వచ్చారని తెలిపారు. చనిపోయిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయని ఆధారాలతో సహా ఇచ్చినట్లు తెలిపారు. తుది జాబితా ప్రకటించకుండా విజయసాయి 97 శాతం క్లియర్ ఉందని చెప్పడంపై కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓటర్ల తుది జాబితా విడుదలపై తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పయ్యావుల కేశవ్ కోరారు.

# పందెం కోళ్లను ఆపగలమా?

- ఏటా ప్రచారమే తప్ప నిలవరించని ప్రభుత్వం
- ఎవరికి వారు బరులకు రంగం సిద్ధం

**విజయవాడ, జనవరి9(శ్రీచక్ర) :**

ఏటా సంక్రాంతి పండగకు ముందు కోడిపందాలపై వివాదం చెలరేగు తూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆదేశాలు ఉంటాయని అంటున్నారు. తమిళనాట జల్లికట్టుకు లేని ఆంక్షలు కోడి పందాలకు ఎందుకని కొందరు వాదిస్తున్నారు. అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది.అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రజలు మరచిపోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఏటా జరుగు తున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు



చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. మరోవైపు పందాలపై ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు ఆంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బరులను సిద్ధం చేస్తున్నారు. ఓ పక్క పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహ కులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరించేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. ఆయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి.

# తప్పులతడకగా ఓటర్ల జాబితా

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు
- సమగ్ర జాబితాను రూపొందించాల్సిందే
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ
- ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన బాబు, పవన్

**విజయవాడ, జనవరి9(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర అధికారులు పట్టించుకోలేదని ఎన్నిక సంఘానికి టీడీపీ, జనసేన అధినేతలు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఈసీతో సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని జాబితా సరిచేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు... రాష్ట్రంలోని ఓటర్ల లిస్టులో జరుగుతున్న అక్రమాలు, ఎన్నికల సిబ్బంది నియామకంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు జరిగినట్టు కూడా పక్కాగా జరిగాయి. ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలని సూచించారు. అన్నింటినీ విన్న ఈసీ సభ్యులు... ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా పని చేస్తామన్నారు. అవసరమైతే సెంట్రల్ పోలీసు అబ్జర్వర్‌లను పంపించారని చంద్రబాబు రిక్వస్ట్ పెట్టారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సి ఉందని ఒక్క దొంగ ఓటు ఉన్న ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోర్టుకైనా వెళ్లి తప్పు చేస్తే వారికి శిక్ష పడే వరకు నిద్రపోమన్నారు. ఈసీ సభ్యులు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారని అన్నారు. కచ్చితంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపినట్టు వివరించారు. అన్ని విషయాలు చాలా స్పష్టంగా వివరించామని... తమ వాదనను సుదీర్ఘంగా వివరించామన్నారు. అన్నింటికి రుజువులు ఇచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఇక్కడ వైసీపీ నేతలు, ప్రభుత్వం చేస్తోందని ఫిర్యాదు చేశామన్నారు చంద్రబాబు. తమపై, తమ కార్యకర్తలపై అనవసరమైన కేసులు పెట్టి వేధిస్తున్న విషయాన్ని కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో పని చేయకుండా ముందస్తుగా ఇలాంటి కుట్ర చేస్తున్న విషయాన్న వివరించామన్నారు. పార్టీలతో సంప్రదాయబద్ధంగా ఎన్నికల్లో పని చేస్తున్న వ్యవస్థలను కూడా నాశనం చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు చంద్రబాబు. ఇన్నాళ్లూ ప్రజలకు అన్యాయం చేస్తూ వచ్చన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత చూసి ఓట్లు తొలగించే కుయుక్తులకు సిద్ధమైందన్నారు. ఉన్న ఓట్లు తీసేసి దొంగ ఓట్లు చేసేందుకు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేస్తోంది వివరించినట్టు తెలిపారు. వీటికి ఉదాహరణగా చంద్రగిరిలో ఫామ్ 6 కింద లక్షా 15 వేలు ఓట్లు చేర్చే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇందులో 33 వేల ఓట్లు చేర్చేందుకు కిందిస్థాయి సిబ్బంది ఓకే చెప్పేశారని తెలిపారు. వీటిని రుజువులతో ఈసీకి ఇచ్చినట్టు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ అరాచకాలకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పని చేయలేక కేంద్ర భద్రత అడిగిన విషాయన్ని ఎన్నికల సంఘం దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. పోలింగ్ విధుల కోసం దేశవ్యాప్తంగా టీచర్స్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తుంటారని ఇక్కడ మాత్రం సొంత మనుషులను నియమిస్తున్నారని తెలిపారు. తను ఎంపిక చేసుకున్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో ఎన్నికల తంతు నిర్వహించాలనే పన్నాగానికి సిద్ధమైనట్టు వివరించారు. బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వాధికారులు నియమించేవాళ్లని చంద్రబాబు గుర్తు చేశారు. అలాంటి అప్పుడు తప్పులు చాలా తక్కువ జరిగేవని... తప్పులు జరిగే చర్యలు తీసుకుంటారనే భయంతో వాళ్లంతా పర్ఫెక్ట్‌గా పని చేసే వాళ్లను తెలిపారు. ఇప్పుడు మాత్రం బీఎల్‌వోలుగా మహిళా పోలీసులను నియమించారని పేర్కొన్నారు. 83 నియోజకవర్గాల్లో మహిళా పోలీసులే బీఎల్‌వోలుగా ఉన్నారని తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో కలెక్టర్లతోపాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటున్నారని అందరూ క్యాంపెయిన్ చేస్తున్నారని వివరించారు. టీడీపీ, జనసేన నేతలపై ఆరేడు వేల కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. ఒక్క పుంగనూరులోనే 250 మందిపై కేసులు ఉన్నాయి వీరిలో 200 మంది జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఇప్పుడ బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారు. ఎలక్షన్‌లో ఎవరూ పని చేయకుండా చేస్తున్నారన్నారు. ఇది జరిగితే ప్రజాస్వామ్య ఖూనీ అయిపోయినట్టేనన్నారు. హైదరాబాద్‌లో ఓటు వేసిన వాళ్లు ఇతర ప్రాంతాల్లో ఓటు వేసిన వాళ్లు ఏపీలో ఓటు వేస్తారన్న ఆరోపణలపై చంద్రబాబు స్పందించారు. రెండు చోట్ల ఓటు వేయడం తప్పని అలాగని అక్కడ ఓటు వేయకుండా ఉన్న వారికి అవకాశం ఇవ్వకపోవడం కూడా తప్పే అన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎన్నైనా చేయవచ్చని.. అయితే ఓటు వేసినప్పుడు నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కానీ నేరుగా డిలీట్ చేయడం తప్పని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘ చేయాల్సిన పనిని వైసీపీ ఎలా చేస్తుందని విమర్శించారు. వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు ఇక్కడకు వచ్చి ఓటు వేయకూడదా... అక్కడ వేయకుండా ఇక్కడ వేస్తే తప్పేంటని నిలదీశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా ఎన్నికలు

**అమరావతి, జనవరి9(శ్రీచక్ర) :**

ఏపీ, తెలంగాణలో ఒకే సారి ఎన్నికలు పెట్టాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కోరారు. ఇక్కడి ఓటర్లు అక్కడ, అక్కడి ఓటర్లు ఇక్కడా ఓటేయకుండా అడ్డుకోవాల్సి ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విజయవాడలో నిర్వహించిన సమావేశానికి పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వారి అభ్యంతరాలను , ఫిర్యాదులను సీఈసీ స్వీకరించింది. ఈ క్రమంలో వైసీపీ నుండి ఎంపీ విజయసాయి రెడ్డి ఈ సమావేశానికి హాజర్యయారు. ఈ సందర్బంగా టీడీపీ ఇల్లీగల్ ఓటర్ ప్రొఫైలింగ్ చేస్తుందని సీఈసీకి ఫిర్యాదు చేశారు. జనసన గుర్తింపులేని పార్టీ అని, దానిని ఎలా అనుమతించారని ఎన్నికల కమిషన్ ను తాము ప్రశ్నించామని విజయసాయి రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటర్లుగా నమోదయిన వారంతా ఇక్కడ కూడా నమోదు చేసుకున్నారని, రెండుచోట్ల ఓటు వేయకుండా నిరోధించాలని తాము ఎన్నికల కమిషన్ ను కోరామని తెలిపారు. ఎక్కడా బోగస్ ఓట్లు లేవని జిల్లా కలెక్టర్లు నివేదిక ఇచ్చారని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఆరు అంశా?లపై తాము సీఈసీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్ పేరుతో అధికారులపై బెదిరింపులకు దిగుతున్నారన్న విషయాన్ని కూడా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.టీడీపీ మ్యానిఫేస్టో పేరుతో ఒక వెబ్‌సైట్ పెట్టి తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలను, ఏపీలో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలను ఒకే ఫేజ్ లో పెట్టాలని సీఈసీని కోరామని విజయసాయిరెడ్డి తెలిపారు. జనసేన గుర్తింపులేని పార్టీ అని, దానిని ఎలా అనుమతించారని ఎన్నికల కమిషన్ ను తాము ప్రశ్నించామని విజయసాయి రెడ్డి తెలిపారు. అలయన్స్ పార్టీగా అనుమతించాలన్న టీడీపీ కోరినట్టు ఈసీ అధికారులు తెలిపారన్నారు. జనసేన పార్టీ ఇప్పటి వరకు బీజేపీ అలయన్స్‌గా ఉందని, నిన్న ఈసీకి ఇచ్చిన వినతిలో టీడీపీతో అలయన్స్ పార్టనర్‌గా పేర్కొన్నారని సాయిరెడ్డి చెప్పారు. జనసేన బీజేపీ అలయన్స్ పార్టనర్ లేదా టీడీపీ అలయన్స్ పార్టీనా అనేది స్పష్టం చేయాలన్నారు. జనసేన గుర్తింపు లేని పార్టీ అని, గ్లాస్ గుర్తు సాధారణ చిహ్నమని, కామన్ సింబల్‌ను కొన్ని స్థానాల్లో మాత్రమే పోటీ చేసిన పార్టీకి కేటాయించడాన్ని తాము తప్పు పట్టినట్టు చెప్పారు. తెలంగాణలో ఓటర్లుగా నమోదయిన వారంతా ఇక్కడ కూడా నమోదు చేసుకున్నారని, రెండు చోట్ల ఓటు వేయకుండా నిరోధించాలని తాము ఎన్నికల కమిషన్ ను కోరామని తెలిపారు. ఎ తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలను, ఏపీలో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలను ఒకే ఫేజ్ లో పెట్టాలని సీఈసీని కోరామని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ఒక వ్యక్తికి బోగస్ ఓట్లు ఉన్నాయనే సంగతి ఎలా తెలుస్తుందని సాయిరెడ్డి ప్రశ్నించారు. 175 నియోజక వర్గాల్లో బోగస్ ఓట్లు ఉన్నాయని ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. 26జిల్లాల కలెక్టర్లకు పంపిన ఫిర్యాదును ఈరోవ్లు విచారించి, బోగస్ ఓట్ల వ్యవహారంపై నివేదిక ఇచ్చారని, 26జిల్లాల్లో ఫిర్యాదులపై నివేదికల్లో బోగస్ ఓట్లు లేవని కలెక్టర్లు తేల్చారని చెప్పారు.

# నీతి నిజాయితీగా పనిచేసేవారినే ప్రజలు ఎన్నుకోవాలి

● మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు, జనవరి 9(శ్రీచక్ర):**

గ్రామాలు తద్వారా దేశం అభివృద్ధి చెందాలి అంటే నీతి, నిజాయితీగా పనిచేసే వారిని ఎన్నుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో వికసిత భరత్ సంకల్పయాత్ర లో కేంద్ర మంత్రి సత్యపాల్ సింగ్ జైపాల్ కలిసి ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజలు కులాలు, మతాల పేరుతో విడిపోకుండా.. అభివృద్ధి ఆకాంక్షగా దేశ సమగ్రత లక్ష్యంగా తమ నేతలను ఎన్నుకోవాలని కోరారు. కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశ భద్రతను ప్రతిష్టను ఎంతగానో పెంచారని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రపంచ దేశాలన్నీ కష్టాలతో విలవిల్లాడితే ప్రధాని మోది మాత్రం ప్రజలకు కావలసిన సదుపాయాలు అన్ని సమకూరుస్తూ, ప్రపంచానికే వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా దేశాన్ని నిలిపారని టీజీ వెంకటేష్ కొనియాడారు. ఒకవైపు ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను అమలుపరుస్తూనే మరోవైపు దేశాన్ని అభివృద్ధి పథం పైపు పరుగులు పెట్టిస్తున్న ఘనత ఒక మోడీకే దక్కుతుందన్నారు. అలాగే గార్గేయపురం గ్రామంతో తనకు ఎంతో మంచి అనుబంధం ఉందని టీజీ అన్నారు. తను తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఈ గ్రామం తన నియోజకవర్గ పరిధిలో ఉండేదని, అప్పుడు గ్రామంలో సరైన మంచినీటి వసతి కూడా సరిగా ఉండేది కాదన్నారు. అటువంటి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి అడిగిన వారందరికీ ఇళ్ల స్థలాలు అందజేసి సొంత ఇంటిని నిర్మించుకునేలా చేసామని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య బిజెపి నాయకులు రామస్వామి వినుషా రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర గ్రంథాల మూలంగా వ్యక్తిత్వ వికాస పుస్తక రచన అద్వితీయం



**కర్నూలు స్పోర్ట్స్, జనవరి 9 (శ్రీచక్ర) :**

రామాయణం, మహాభారతం, భాగవతం లాంటి పవిత్ర గ్రంథాలను మూలంగా చేసుకొని వ్యక్తిత్వ వికాసం పై పుస్తకాన్ని రచించడం అభినందనీయమని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. నగరంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నిచ్చెనమెట్ల శేషఫణిశర్మ రచించిన పిల్లల కోసం.. మీ కోసం కూడా.. పుస్తకాన్ని ఆయన విశిష్ట అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి జీవితంలో బాధలలో ఉన్న వారికి, ఒత్తిడిలో ఉన్న వారికి ఈ పుస్తకం చదవడం వరం లాంటిదని అన్నారు. ఒక విధంగా చెప్పాలంటే బాధ, ఒత్తిడిలో ఉన్న వారికి మానసిక వైద్యులు మందులు రాసి ఇవ్వడం కంటే ఇలాంటి పుస్తకాలు చదవమని సూచించడం ఎంతో మంచిదని అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకంలో రామాయణ, మహాభారతం ,భాగవతంతో పాటు వేమన, సుమతీ శతకం, అల్లాసాని పెద్దన, నన్నయ వంటి కవుల రచనలను కూడా స్పృశించారని చెప్పారు. ప్రతి ఒక్కరూ మనసును నియంత్రణలో ఉంచుకుంటే ఆనందంగా జీవించవచ్చుని, మనసును నియంత్రణలో ఉంచుకోలేని వారు అల్ల కల్లోలమైన జీవనం సాగిస్తారని వివరించారు. ఈ పుస్తకాన్ని తాను పరిశీలించానని తన వంతుగా 50 పుస్తకాలను స్పాన్సర్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకునే వారికి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్రా విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, డాక్టర్ వెంకట కృష్ణ, రామాయణం చలపతి పాల్గొన్నారు.

# టి.జి భరత్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు



● టి.జి.బి యూత్ సభ్యులు

**కర్నూలు, జనవరి 9(శ్రీచక్ర) :**

కర్నూలు నగరంలో ప్రజా నాయకుడు టి.జి భరత్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టి.జి.బి యూత్ సభ్యులు జగదీశ్ గుప్తా తెలిపారు. మంగళవారం ఎస్ ఏ పి క్యాంపులోని టిజి వెంకటేష్ అవుట్ డోర్ స్టేడియం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ ప్రవచనాలు ఈ నెల 10, 11వ తేదీలలో నగరంలోని ఎస్.ఏ.పీ క్యాంపులోని టి.జి వెంకటేష్ అవుట్ డోర్ స్టేడియంలో సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. కర్నూలుతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాసులు లేకపోయినా పాల్గొనవచ్చున్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గురువుగారు చెప్పే దివ్య సందేశం విని తరించవలసిందిగా టిజిబి యూత్ సభ్యులు కోరారు.

# భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లలో రాష్ట్రంలో కర్నూలుకు 6వ స్థానం



● టి.జి భరత్‌ను అభినందించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు

**కర్నూలు, జనవరి 9(శ్రీచక్ర) :**

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లలో రాష్ట్రంలోనే కర్నూలు 6వ స్థానంలో ఉందని పార్టీ అధినేత చంద్రబాబు చెప్పినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ చెప్పారు. ఆళ్లగడ్డలో చంద్రబాబును టి.జి భరత్ కలిశారు. అనంతరం క్యారీ వ్యాన్‌లో అధినేత చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ 58 వేల ఇళ్లకు బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినందుకు చంద్రబాబు అభినందించినట్లు చెప్పారు. దీంతో పాటు కర్నూల్లో టి.జి భరత్ విజయం ఖాయమని పార్టీ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్పష్టమైందని తనను కలిసిన నియోజకవర్గ నేతలతో చంద్రబాబు చెప్పారు. చంద్రబాబును కలిసిన వారిలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, తదితరులు ఉన్నారు.

# ధైర్యంగా ఉండండి ఆదుకొంటాం

● నారా భువనేశ్వరి





**పెద్దకడబూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని గోనెపాడు గోపాల్ కుటుంబానికి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గోపాల్ మృతి చెందిన సంగతి విదితమే. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి గోనెపాడు గోపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి బాధిత కుటుంబానికి 3 లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని భరోసా ఇచ్చారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెను సందర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించాలని నారా భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు. దీనికి నారా భువనేశ్వరి స్పందించి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈమె వెంట మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మీనాక్షినాయుడు, కోట్ల సుజాతమ్మ, టీడీపీ నాయకులు గుడిసె కృష్ణమ్మ, శ్రీనివాసరెడ్డి, దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, దశరథరాముడు, వీరేష్ గౌడ్, నరసన్న, నాలుగు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను జయప్రదం చేయండి

**పెద్దకడబూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ఈ నెల 19న విజయవాడలో జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు సామాజిక న్యాయ మహా శిల్పం బీఆర్ అంబేద్కర్ ఆవిష్కరణ గోడపత్రికలను రామాంజనేయులుతోపాటు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, జాము వీరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి 38 పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు



**పెద్దకడబూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి అయ్యాక అమలు చేశారని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బొగ్గుల తిక్కన్న అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దకడబూరులోని బస్టాండ్ ఆవరణలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్ర పేరుతో సీఎం జగన్ గతంలో 3678 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజలు మెచ్చిన మ్యానిఫెస్టోను ప్రకటించారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలలో 98 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో మరో మారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా బాల నాగిరెడ్డిని నాల్గోసారి గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్లప్ప, ముక్కరన్న, బ్రహ్మయ్య, జాము వీరేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అక్రమ అరెస్టును ఖండించిన యుటిఎఫ్



**పెద్దకడబూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, పిఆర్సి, డిఏలు, పిఎఫ్, ఏపిజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిల సాధనకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో నేడు విజయవాడలో శాంతియుతంగా చేసే ధర్నాను భగ్నం చేస్తూ ఉపాధ్యాయులను అరెస్టు చేయడం దారుణమని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రశాంత్ భూపాల్, శివకుమార్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు ప్రతినెల దాచుకున్న సొమ్మును ఉద్యోగులకు చెల్లించడంలేదని మండిపడ్డారు. పిల్లల పెళ్లిళ్లకు వారి బాగోగుల కొరకు దాచుకున్న సొమ్మును చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు, పిఆర్సి, డిఏ అరియర్లు 7,382 కోట్లు, పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ పేమెంట్లు 1,000 కోట్లు, సరెండర్ లీవులు వగైరా 4,500 కోట్లు, కొత్త డిఏ అరియర్లు (2 డిఏలు) 4884 కోట్లు, ఏపిజిఎస్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు 330 కోట్లు మొత్తంగా 18,096 కోట్లు ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఉద్యోగులకు ఇవ్వమని ధర్నా చేస్తే అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# భారతీయ ప్రవాసీయుల విజయాలు ప్రశంసనీయం

● ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. జాతీయ చైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్

కడప సిటీ, జనవరి 9 (శ్రీచక్ర) :



ప్రవాసీ భారతీయ దివస్(పీబీడీ)' అనేది విదేశాలలో ఉన్న భారతీయ ప్రవాసీల విజయాలను ప్రపంచం ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా జనవరి 9న జరుపుకునే వేడుక అని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రవాసి భారతీయ దివస్ పురస్కరించుకొని విజయ్ కుమార్ కడప జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ప్రవాసీ భారతీయ దివస్ జరుపుకోవడానికి వెనుక సుదీర్ఘ చరిత్రే ఉందన్నారు. ఆ చరిత్రలో జాతిపిత మహాత్మా గాంధీ కూడా భాగమే అన్నారు. ఇక 2003 నుంచి దేశంలో ప్రవాసీ భారతీయ దివస్‌ను జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. జనవరి 9 (1915) అనేది భారత జాతిపిత మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి స్వదేశానికి వచ్చిన రోజు అని, ఆ కారణంగానే ప్రవాసీ భారతీయ దివస్‌గా జరుపుకోవడానికి ఈ రోజును ఎంచుకున్నారని ఆయన తెలిపారు. ఎల్‌ఎం సింఘ్వీ నేతృత్వంలోని భారతీయ ప్రవాసులపై ఉన్నత స్థాయి కమిటీ జారీ చేసిన సిఫార్సుల మేరకు ప్రవాసీ భారతీయ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. నాటి ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి ప్రకటన తర్వాత ప్రవాసీ భారతీయ దివస్‌ను జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రవాసీ భారతీయ దివస్‌ను జరుపుకోవడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఏమిటంటే విదేశాలలో నివసిస్తున్న భారతీయుల విజయాలను ప్రపంచం ముందు తీసుకురావడం. తద్వారా వారి బలాన్ని, ప్రతిభను ప్రపంచం గుర్తించేలా చేయడం అని అన్నారు. ఈ ప్రవాసీ భారతీయ దివస్ పేరుతో ప్రవాసీలు స్వదేశీయులతో కలిసే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే విదేశాల్లో ఉన్న భారతీయులను దేశంతో అనుసంధానించడంలో ప్రధాని మోదీ కూడా కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన విదేశీ పర్యటనకు ఏ దేశానికి వెళ్లినా, భారతీయ ప్రవాసులకు భిన్నమైన గుర్తింపును అందిస్తుంటారని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రవాసులుగా భారతీయులే ఉన్నారని అన్నారు. 2019లో ప్రపంచవ్యాప్తంగా వారి సంఖ్య 1.8 కోట్లు. వలసదారుల సంఖ్యలో మెక్సికో రెండో స్థానంలో, చైనా మూడో స్థానంలో ఉంది. ఇంటర్నేషనల్ మైగ్రెంట్ స్టాక్ 2019 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా వలస వచ్చిన వారి సంఖ్య 272 మిలియన్లు(27 కోట్ల 20 లక్షలు). ఇందులో మూడింట ఒక వంతు ప్రపంచంలోని 10 దేశాల నుంచి మాత్రమే. ఇక ఈ 10 దేశాలలో కూడా భారత్ ముందంజలో ఉందని ఆయన కొనియాడారు. 1.18 కోట్ల మందితో మెక్సికో రెండో స్థానంలో, 1.07 కోట్ల మందితో చైనా మూడో స్థానంలో ఉన్నాయన్నారు. కాగా, 2003 నుంచి జరుపుకుంటున్న ప్రవాసీ భారతీయ దివస్ కారణంగా ప్రవాసీలతో భారతీయ సంబంధాలు మరింత బలపడుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రవాసీల కారణంగా భారత్‌లో విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయని ప్రశంసించారు.

## అత్యవసర విభాగంలో ఉన్న రోగులను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్న కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ఎస్.పి.సింగ్ బగేల్



కర్నూలు, జనవరి 9(శ్రీచక్ర) :

అత్యవసర విభాగంలో ఉన్న రోగులను పరామర్శించి వారి బాగోగులను కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ఎస్.పి.సింగ్ బగేల్ అడిగి తెలుసుకున్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అత్యవసర విభాగంలో రోగులను పరామర్శించారు. అక్కడే ఉన్న పేషంట్ తో సంభాషిస్తూ మీరు ఏ ఊరు నుండి వచ్చారు? మీ పేరు ఏమిటి? ఏ సమస్యతో ఇక్కడ చేరినారు? ఇక్కడ వసతులు ఎలా ఉన్నాయి? డాక్టర్లు ఏ విధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని ప్రశ్నించారు?? పేషంట్ స్పందిస్తూ నా పేరు ప్రేమ్ నాయక్, రంగశాలపల్లి, మైలవరం మండలం, కడప జిల్లా నివాసిని డిసెంబర్ 26 వ తారీకు మా ఊరి నుండి వేరే ప్రాంతానికి పని మీద వెళ్తుండగా బైక్ యాక్సిడెంట్ జరగడంతో వెంటనే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చేర్పించారని..ఇక్కడ ఉన్న వైద్యులు చాలా బాగా వైద్యం ఇస్తున్నారని.. వైద్యం ఇవ్వడంతో పాటు మెడిసిన్స్ ఇస్తున్నారని, మౌలిక సదుపాయాలు కూడా చాలా బాగా ఉన్నాయన్నారు..అనంతరం ఇన్వర్డ్, ఔట్వర్డ్ పేషంట్ రిజిస్టర్‌లను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటరంగారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్, డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 80 కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తున్నాం

● రాష్ట్ర కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్ .పి.సింగ్ బగేల్




కర్నూలు, జనవరి 9(శ్రీచక్ర) :

దేశంలో 80 కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తున్నామని, నాలుగు కోట్ల మందికి ఇల్లు కట్టిస్తున్నామని, పది కోట్ల మందికి గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నామని రాష్ట్ర కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్ .పి.సింగ్ బగేల్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మంత్రి కర్నూలు జనరల్ హాస్పిటల్లో సందర్శించి అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ కార్డులు, ఉచిత బియ్యం, సిలిండర్లు, కిసాన్ సమ్మాన్ నిధి,పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను పేదలకు మోడీ ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు.. భారత దేశంలో ఎప్పుడు లేని విధంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆయుష్మన్ కార్డులు పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్లో 1.51 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేయగా, కర్నూలు జిల్లా లో 3.96 లక్షల కార్డు అందజేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం కోసం 160 హాస్పిటల్ లు ఎంపానెల్ చేసినట్లు మంత్రి తెలిపారు. కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం క కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ కు సెంట్రల్ షేర్ 72 కోట్లు కాగా, ఇందులో 54 కోట్లు విడుదల చేశామని మరో 18 కోట్ల రూపాయలు కూడా విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి డాక్టర్లతో మాట్లాడారు. విద్య, వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని, వైద్యులు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని మంత్రి సూచించారు.

## ఆకలి తీర్చిన కడప బాసట ఫుడ్ టీం

కడప సిటీ, జనవరి 9 (శ్రీచక్ర) :



కడపపట్టణంలో గల బాసట ఫుడ్ టీం చంద్ర మౌళి మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమానికి శ్రీ జాన పాటి యశోద కృష్ణ కుమారుడు చిరంజీవి సృజన్ దీప్ (హైదరాబాద్) పుట్టినరోజు సందర్భంగా కొంత మందికైనా ఆకలి తీర్చాలి అనే ఉద్దేశంతో, పుట్టినరోజు సంబరాలు మాదిరిగా చేసుకోకుండా కొంత సొమ్మన్న స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతో బాసట ఫుడ్ సమస్త వారికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేయగా బాసట ఫుడ్ సంస్థ వారు ఈరోజు కడప నగర మందు గల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రిమ్స్ నందు పేషెంట్లకు సహకారులుగా వచ్చిన వారికి పొంగలి చట్నీ సమృద్ధిగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా సమస్త వారు మాట్లాడుతూఇట్లాంటి కార్యక్రమాలు మేము మరెన్నో చేయటానికి సిద్ధంగా ఉన్నాం.ఎవరైనా సరే ఇట్లాంటి కార్యక్రమాలకు ధన సహాయమందిస్తే మేము ఇంకా ఎన్నో కార్యక్రమాలు సమర్థవంతంగా చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని తెలిపారు.

## ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన

● డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు



కడప సిటీ, జనవరి 9(శ్రీచక్ర) :

డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు మాట్లాడుతూఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వండీఎస్సీ విడుదల చేయమంటే అరెస్టు చేస్తారా. డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు మండిపడ్డారు. నిన్న సాయంత్రం 7గంటలకు పోలీసులు నోటీసు ఇచ్చారని ఈ రోజు ఉదయం 7గంటలకే ఇంటిదగ్గర డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు ను పోలీసులు అరెస్ట్ చేసి తాలూకా కు తరలించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి డిఎం ఓబులేసు రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగులను నయవంచన చేసిందని,తక్షణమే మెగా డీఎస్సీ పై ప్రకటన చేయాలని, లేని పక్షంలో ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని డివై ఎఫ్ ఐరాష్ట్ర కమిటీ హెచ్చరించింది. రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట, కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని, దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని, ఇవే కాక ఈనెల చివరి నాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నరని తెలిపారు. కేంద్రం చెబుతున్న లెక్కలు ప్రకారం 40వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని చెప్పారు. తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు.ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపితే శంకరగిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు.

## రక్తదాన ప్రోత్సాహ కర్త పట్టుపోగుల పవన్ కుమార్

కడప సిటీ, జనవరి 9 (శ్రీచక్ర) :



పట్టు పోగుల పవన్ కుమార్ తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి. మండుటెండలో నిలబడి కడప నగరంలో చెన్నూరు బస్టాండ్ సెంటర్లో మొబైల్ రక్తదాన వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రజలను కాపాడే పనిలో మాట్లాడుతూ బస్టాండ్ సెంటర్లో ఉన్నటువంటి ప్రజలను ఉద్దేశించి రక్తదాన అవగాహన గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడున్నటువంటి యువకులు ఆరోగ్యవంతులు రక్త దానము చేయడానికి ఉత్సాహంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.ఇలా ఎన్నో వందల రక్తదాన శిబిరాలను ఏర్పటు చేసి లక్షల ప్రాణాలను కాపాడిన ఘనత పవన్. ఈ సందర్భంగా అక్కడున్న చదువుకున్న వ్యక్తులు, జ్ఞానవంతులు పట్టు పోగుల పవన్ కుమార్ని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని వారు ఆశీర్వదించారు.

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో తమకు ఎటువంటి శత్రుత్వం లేదు

● ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జీ ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :



రాజకీయ చదరంగంలో ధర్మ యుద్ధమే చేస్తానని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఏనాడు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని శత్రువుగా భావించలేదని, కేవలం రాజకీయ ప్రత్యర్థులమేనని స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే తన ఫోన్ అలాగే ఫేస్బుక్ అకౌంట్ హ్యాక్ అయిందంటూ, ఫేస్బుక్ ద్వారా అసభ్యకరమైన ఫోటోలు ప్రచురించి తనను తన రాజకీయ జీవితాన్ని ప్రత్యర్థులు టార్గెట్ చేస్తున్నారంటూ కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ని కలిసి ఫిర్యాదు చేసి, ప్రొద్దుటూరు టిడిపి నాయకుల పై తనకు అనుమానం ఉందంటూ పత్రికాముఖంగా తెలిపిన నేపథ్యంలో తాను స్పందిస్తున్నట్లు అన్నారు. తమకు గానీ తమ పార్టీ నాయకులకు కానీ ఇలాంటి చర్యలలో ఎటువంటి భాగస్వామ్యం లేదని, ఇలాంటి వాటిని తాము తమ పార్టీ ప్రోత్సహించబోదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థను శాసించే స్థాయిలో ఉన్న వైసీపీ ప్రభుత్వ నాయకుని మొబైల్ ఫోన్ హ్యాక్ కావటం చింతించదగ్గ విషయమని, ఇలాంటి నేరానికి పాల్పడిన వారు ఎవరైనా సరే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. గతంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కు వచ్చిన బెదిరింపు ఫోన్ కాల్స్ అలాగే ప్రొద్దుటూరు మహిళా ఎస్సై పై దాడి జరిగినప్పుడు ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాచమల్లు ఫోన్ హ్యాక్ చేయటానికి ఆయన ఏమైనా జాతీయ నాయకుడా అంటూ చతుర్లు విసిరారు. ఏనాడూ తాము ఎమ్మెల్యే రాచమల్లును శత్రువుగా భావించలేదని రాజకీయ పోరాటంలో ధర్మ యుద్ధమే చేస్తున్నామని, ఎమ్మెల్యే రాచమల్లు దగ్గర ఉన్న క్రికెట్ బుకీలే ఆయన ఫోన్ హ్యాక్ చేసి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఈ విషయమై ఎమ్మెల్యే రాచమల్లుకు తాము తమ పార్టీ అండగా ఉంటుందని, ఎప్పటికైనా నిజ నిర్ధారణ జరగకపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ, పోలీసు సంఘ నాయకులు తనపై చేసిన ఆరోపణలను కొట్టి పారేస్తూ, ముందుగా ప్రతి నెల పోలీసులకు సక్రమంగా జీతాలు అందించలేని వైసీపీ ప్రభుత్వం పై సంఘ నాయకులు మాట్లాడాలని, పౌరుడిగా తనకు ఏ అధికారి పైన ఫిర్యాదు చేసే హక్కు ఉందని అలాంటి తన హక్కుకు భంగం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తాను పోలీసుల సమస్యపై కూడా ప్రభుత్వాలతో పోరాడతానని వెల్లడించారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా నేడు శ్రీకృష్ణాలయములో ముగ్గుల పోటీలు

ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :

శ్రీ కృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా శ్రీకృష్ణాలయములో 10 వ తేదీ బుధవారము మధ్యాహ్నం 2-30 నుండి 3-30 వరకు ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలియజేశారు. కావున మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ పోటీలో విజేతులైన వారికి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులుగా శ్రీ కృష్ణుని విగ్రహ ప్రతిమ లను అందజేస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొను వారు వారికి సహాయంగా ఒక వ్యక్తిని తోడుగా ఉంచుకోవచ్చని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి కూడా ఉంటుందన్నారు. ఈ పోటీలో 50 మందిని మాత్రమే అనుమతిస్తారని, అలాగే పోటీలో పాల్గొను వారు వారి పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9700504134, 9441548717 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన సీఎం జగన్ : ఎమ్మెల్యే రాచమల్లు





**ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డు బాలాజీ స్కూల్ వద్ద ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి, ఆ వార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందని క్లుప్తంగా వివరించి ఆదిత్య స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన వైసీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తమ పార్టీ హయాంలో రోడ్డు, నీరు, కాలువల ఆధునీకరణ, పేదరిక నిర్మూలనకు కృషి, విద్యా, వైద్య రంగాలలో సమూలమైన మార్పులు తీసికొని వచ్చి వుంటేనే వైసీపీ కి ఓటేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ రావుల కొల్లు అరుణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు పెద్దపీట వేశారని అమ్మ ఒడి విద్యా దీవెన వైఎస్ఆర్ ఆసరా పెన్షన్ కానుక వైఎస్ఆర్ నేతన్న నేస్తం జగనన్న విద్యా దీవెన ఇలా ఎన్నో రకాలుగా మహిళలను అండగా నిలబడి నేనున్నానంటూ మహి ళలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి ఒక్క జగన్మో హన్ రెడ్డి మాత్రమేనని ఆమె తెలిపారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తమ వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని ఒక కోటి 50 లక్షలు రూపాయల తో అభివృద్ధి పనులను చేశారని వివరించారు. డ్రైనేజీ కాలువలు రోడ్లు నాడు నేడు క్రింద స్కూలు మరమ్మత్తులు చేశారు అలాగే వార్డులో మంచినీటి సమస్య లేకుండా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 40 వార్డ్ ఇంచార్జ్ రావులకొల్లు నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, 41 వ వార్డు ఇన్చార్జి గంజికుంట రామాంజనేయులు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నరసింహులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు మహిళ నాయకురాల్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది తమ వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు12 లక్షల రూపాయల విలువగల చెక్కులను మంగళవారం ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రసాద్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, నీలపాల రాముడు, సాధు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 12న చిన్న సింగన పల్లెలో గజ్జ పూజోత్సవం..!

- గురువులు రామచంద్రుడు, నాగార్జున



**ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

దువ్వూరు మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో ఈనెల 12, 14వ తేదీలలో మహిళలచే కోలాటం గజ్జ పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. జైశ్రీరామ్ కోలాట గురువులు నేర్పిన మహిళల కోలాటం చిన్న సింగనపల్లి గ్రామంలో గత 3 నెలల నుంచి రెండు బృందాలుగా మహిళలకు కోలాటం నేర్పించారు. ఈ సందర్భంగా మంగళవారం కోలాటం గురువులు రామచంద్రయ్య, నాగార్జునలు మాట్లాడుతూ కోలాటం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కోలాటం నేర్చుకోవడం పూర్తయిన సందర్భంగా ఈనెల 12వ తేదీ శ్రీ శ్రీరామ కోలాట మహిళా బృందం వారు, అలాగే 14వ తేదీ శ్రీ వెంకటేశ్వర మహిళా కోలాటం బృందం వారు గజ్జ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురువులు, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. 12 వతేదీ సాయంత్రం 5:30నిమిషాల నుంచి కోలాటం గజ్జ పూజ కార్యక్రమం జరుగురని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. కోలాటం వేసే ప్రదేశంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. కావున మండలంలోని కోలాటం అభిమానులు ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరుకావాలని చిన్న సింగన పల్లె గ్రామ కమిటీ సభ్యులు కోరారు.

## బకాయిలు అడిగితే నిర్బంధాలా?

ప్రభుత్వం తీరు ఇంత అప్రజాస్వామికమా? యుటిఎఫ్

**కడప సిటీ, జనవరి 9 (శ్రీచక్ర) :**



ప్రభుత్వము తీరు ఇంత అప్రజా సౌమ్యమా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన 18 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, ప్రజాస్వామిక పద్దతిలో పోరాటం చేస్తున్న యూటీఎఫ్ ఉపాధ్యాయులపై నిర్బంధాన్ని ప్రయోగించి, అరెస్ట్ చేయడాన్ని, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా విమర్శించారు. ఆర్థిక బకాయిలు చెల్లించాలని, జనవరి 9,10 తేదీల్లో 36 గంటల దీక్ష చేస్తున్నామని 15 రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులకు మెమోరాండం ఇచ్చినా,చర్చలకు పిలిచి పరిష్కరించకుండా, ఈ రోజు (09.01.2024) ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాకు పర్మిషన్ ఇవ్వకుండా ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయులను నిర్బంధించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులను అప్రజాస్వామికంగా నిర్బంధించినందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని విమర్శించారు. మాకు ఇవ్వాల్సిన బకాయిలు ప్రభుత్వ బడ్జెట్ నుంచి చెల్లించాల్సిన డబ్బు కాదని, మా జీతాల నుండి దాచుకున్న డబ్బులని చెల్లించాలని తెలిపారు. బకాయిలన్నీ సెప్టెంబర్ 2023లోపు చెల్లిస్తామని, ఆగస్టులో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రులు, అధికారులు చెప్పినా ఇంతవరకు ఒక్క రూపాయి చెల్లించకుండా, కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో, ఎలా చెల్లిస్తారో చెప్పేవారు లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసే హక్కు లేదా.అని ప్రశ్నించారు. ఎందుకు ఉపాధ్యాయుల పట్ల మాత్రమే ప్రభుత్వం ఇలా కక్షపూరితంగా వ్యవహరిస్తోందో చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షుడు వై రవికుమార్, జిల్లా ట్రెజరర్ కే నరసింహారావు,జిల్లా కార్యదర్సులు సివి రమణ ,ఏజాజ్ అహ్మద్,రాష్ట్ర కౌన్సిలర్ యూత్ ఆరోగ్య మేరీ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు ఏది దేవదత్తం, సత్తార్ ఫైజి, చెన్నకేశవులు, కిరణ్ కుమార్ అనిల్ కుమార్,సుబ్బారెడ్డి, అబ్దుల్ కలాంతదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల రారాజు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

సంక్షేమ పథకాల రారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. జగన్ ప్రజా సంకల్ప పాద యాత్ర చేసి పూర్తి చేసుకుని 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రాచమల్లు వారి రాజన్న భోజన కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రం లో మార్పును తీసుకురావాలని గొప్ప మనసుతో ఆలోచన చేసి పాదయాత్ర చేసిన మహనీయుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనేక కష్టాలను భరించి, సుదీర్ఘ కాలం జైలులో గడిపి, పలు రకాల పార్టీల కుట్రలు తట్టుకొని ఓర్పు, దీక్ష, నిబద్ధతతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, నూతన తరం నాయకులు వినూత్న ఆలోచనలతో పాదయాత్ర చేశారని వివరించారు. ఆ పాదయాత్ర ప్రపంచంలో గొప్ప పాదయాత్ర అని చెప్పుకోవచ్చని, ఇడుపుల పాయ నుండి ఇచ్చాపురం వరుకు జరిగిన ఈ యాత్ర లోకేష్ పాదయాత్రలా సాయంత్రం సమయంలో మాత్రమే జరగలేదని, ఎండా, వాన తట్టుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిందని వివరించారు. వైసీపీ 2019 లో అధికారం లోకి వస్తుందని, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని జగన్ చెప్పాడని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ పేదవారికి ఉపయోగ పడి అందరికీ మంచి చేసిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్టు 175 వచ్చేందుకు వైసీపీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహ రెడ్డి, ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, ఆర్పీసిఏ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌ను కలిసిన గుడ్ హెల్ప్ రమేష్ బాబు



**కనిగిరి, జనవరి 9(శ్రీచక్ర) :**

బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థల పాత్ర పై పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేశలి అప్పారావు ను మంగళవారం విజయవాడలో పారా లీగల్ వాలంటీర్, ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు కలసి బాలల హక్కుల పరిరక్షణ పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే దేశ సంపదని బాల్య వివాహాలు,బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై హింస వంటి సమస్య లేని బాలల స్నేహ పూర్వక సమాజానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసరి అప్పారావు సూచించారు. 18 సంవత్సరాల లోపు అన్న వారందరూ బాలలేనని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడడమే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ యొక్క లక్ష్యమని అన్నారు. బాలలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న కమిషన్ కి తెలియపరిచినట్లయితే వెంటనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కృషి చేస్తున్న గుడ్ హెల్ప్ ఫౌండేషన్ అభినందించారు.

## బోదకాలు వ్యాధి నిర్ధారణకై ఇంటింటికి రక్తం పూతల సేకరణ

**కనిగిరి, జనవరి 9(శ్రీచక్ర) :**

బోదకాలు వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు చేయనున్నట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు అన్నారు. జిల్లా మలేరియా అధికారి ఎ.జ్ఞాన శ్రీ ఆదేశాల మేరకు మంగళవారం కనిగిరి పట్టణంలోని శివారు ప్రాంతమైన కాశీ రెడ్డి కాలనీ దేవంగ నగర్ ప్రాంతాల్లో రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధకాలు వ్యాధి నిర్ధారణకు రాత్రి సమయంలో రక్త పరీక్షలు సేకరణ చేయుట వలన నిర్ధారించవచ్చు. రక్త పరీక్షలు చేసిన వారికి మానవ శరీరంలో ఉన్న మైక్రో ఫైలేరియా క్రిమిని గుర్తించవచ్చునీ ఆన్నారు .తద్వారా బోధకాలువ్యాధి రాకముందే మందులను వాడుకము ద్వారా ఈ వ్యాధిని సమూలంగా నిర్మించవచ్చని అన్నారు. కనుక ప్రజలందరూ రాత్రిపూట సేకరించి ఈ రక్త పూతల సేకరణ కార్యక్రమానికి అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. 20సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ రక్త పరీక్షలు చేయించుకోవాలని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు లక్ష్మి సమీనా ఓంకార్ ఆశాకార్య కర్తలు వాలంటీర్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ కళాశాలలో ఫ్రెషర్స్ వెల్కమ్ పార్టీ



**భీమవరం, జనవరి 9 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ "కళాశాలలో మంగళవారం 2023- 2024 మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు, 2022-2023 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశారు. జూనియర్ విద్యార్థిని విద్యార్థులకు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు నూతన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్ డాక్టర్ కె. నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డాక్టర్. డి. రాఘవ మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.కె. నిర్మల హృదయపూర్వక స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి ఆట పాటలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్ డాక్టర్ కె. నాగేశ్వరావు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్. డి. రాఘవ గారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకి తీసుకెళ్లారు.

## గోపన్నపాలెం వైసీపీ అధ్యక్షుడిగా ఏనుగు రామాంజనేయులు



**దెందులూరు, జనవరి 09 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి గ్రామంలో పార్టీ బలోపేతానికి మరియు రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేయడంలో కృషి చేస్తానని గోపన్నపాలెం గ్రామ నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏనుగు రామాంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో కూర్చోబెడతామని కొఠారు అబ్బయ్య చౌదరి స్పష్టం చేశారు. మంగళవారం గోపన్నపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో గోపన్నపాలెం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏనుగు రామాంజనేయులను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రామ పార్టీ ఏనుగు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని అందరు నాయకులను కలుపుకుని వెళ్లి పార్టీ సంక్షేమం విజయం సాధించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరమ్మ కుమార్ ,దెందులూరు వ్యవసాయ అభివృద్ధి కమిటీ మండల అధ్యక్షులు కొండేటి బాబు, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాస్, వైసిపి సీనియర్ నేత వైఎస్ ఆర్ నేత వీరంకి సత్యనారాయణ, తోట పద్మారావు, పలువురు వైఎస్ఆర్ సీపీ నేతలు ఉన్నారు.

## శ్రీకోటి హైస్కూల్లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

**కాజులూరు, జనవరి9(శ్రీచక్ర) :**



ధనుర్మాసం సందర్భంగా సంక్రాంతి సమీపిస్తున్న వేళ మండలకేంద్రమైన కాజులూరులో శ్రీ కోటి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మంగళవారం దీంతో సంక్రాంతి శోభతో స్కూల్ ప్రాంగణం కళకళలాడింది. చిన్నారులు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి అచ్చ తెలుగు సంస్కృతికి అద్దంపట్టేలా కార్యక్రమానికి వన్నె తెచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా కాజులూరు మాజీ ఎంపిపీ యాళ్ళ కృష్ణారావు,జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, కాజులూరు ఉపసర్పంచ్ దండంగి చిన్నారావు ,వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు, గుబ్బల ఏసురాజు, యాళ్ళసత్తిబాబు ,డేగల షతీష్, దూడల శంకరనారాయణ, విశ్వేశ్వర రావు ,దంగేటి అరుణకుమార్,బుంగా రాజు ,నాగేశ్వరరావు, చొల్లంగి వెంకట రమణ,తదితరులు హజరై తొలుత కార్యక్రమం భోగి మంటతో ప్రారంభించి విద్యార్థులకు సంక్రాంతి ప్రత్యేకను వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలోబాగంగా తీర్చిదిద్దిన రంగవల్లులు పరిశీలించారు. ఇక్కడ రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిలుగా విచ్చేసిన పలువురు మాట్లాడుతూ ప్రతీ సంక్రాంతి పర్వదినాన్ని సంప్రదాయబద్దంగా నిర్వహించి విద్యార్థులకు మన సంప్రదాయాలు అలవర్చడంలోముందు ఉంటాదని, శ్రీకోటి హైస్కూలు యాజమాన్యాన్ని ఈసందర్భంగా అభినందించారు. అనంతరం కోటి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థి దశనుండే విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు శ్రీ కోటి హైస్కూలు అధినేత కాదా కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈసందర్భంగా విజేతలకు అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో హైస్కూలు స్టాఫ్ తోపాటు పలువురు రాజకీయ నాయకులు విద్యార్థులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేర్రాజు పంతులు మానవుల్లో మహనీయులు

- వాకర్స్ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి
- ఘనంగా శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు వారి జయంతి వేడుకలు

**రామచంద్రపురం, జనవరి 9 (శ్రీచక్ర) :**

పేదరికం చదువుకు అడ్డు రాకూడదని లక్ష్యంతో నాడు భూదానం చేసి కళాశాలలను నిర్మించిన విద్యాదాత శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు మానవుల్లో మహనీయులని వాకర్స్ గౌరవ అద్యక్షులు తొగరు మూర్తి అన్నారు ఈ మేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు వారి క్రీడా ప్రాంగణం లో పేర్రాజు పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో ముందుగా ఉద్యానవన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టబ్బాయి పేర్రాజు పంతులు గారి విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ఆయన త్యాగాలను ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు రాకూడదని 1906 లో తన కష్టార్జితం తో సంపాదించిన 99 ఎకరాల భూమిని దానం గా ఇచ్చి చదువులో యువత తమ లక్షణాలు చేరటానికి కళాశాల నిర్మించి,విద్యార్థుల క్రీడాభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసి బ్రిటిష్ కాలంలోనే పేద పిల్లలకు మధ్యాహ్నం భోజనం పెట్టి ఉచితంగా విద్యను అందించిన మహాదాత విద్యాదాత శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు అని అటువంటి మహనీ యుడు మన ప్రాంతంలో పుట్టడం మన అందరి అదృష్ట మని తెలిపారు. వంద ఎకరాల భూమి లో వచ్చే ధనంతో రైతులకు వ్యవసాయంలో మెలుకువలు నేర్పే వ్యవసాయ కళాశాల,పండ్ల తోటలు మొక్కలు వంటి పెంపకంలో ఉద్యానవన కళాశాల,పశువుల పెంపకంలో వెటర్నరీ కళా శాల ఏర్పాటు చేయాలని వంద ఏకరాల భూమిని విరా ళంగా ఇచ్చిన పేర్రాజు పంతులు మానవుల్లో మహనీ యుడని కొనియాడారు. అర్బోస్ సాఫ్ట్ డ్రింక్ అధినేత అడ్డూరి జగన్నాథరాజు వర్మ,మోడరన్ కాలేజీ వ్యవస్థాపకులు డాక్టర్ లయన్ జి వి రావు,గ్యాస్ కంపెనీ అధినేత కొవ్వూరు తాతారెడ్డి, మానసిక నిపుణుడు పట్టాభిరామ్, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారా మరాజు వంటి విశిష్టమైన వ్యక్తులు పంతులు గారి కళాశాలలో చదువుకున్న వారేనని తొగరు మూర్తి తెలిపారు.యువతీ యువకులు పెద్దలను స్ఫూర్తిగా తీసు కొని మహాదాత పేర్రాజు పంతులు ఆశయాలను నెర వేరుస్తూ



సమాజంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.అనంతరం ఉద్యానవన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టబ్బాయిని, పేర్రాజు పం తులు హై స్కూల్ ప్రిన్సిపాల్ రఘువీరా రెడ్డిని, అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి ఘనంగా సన్మా నించారు. విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అంద జేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ పెద్దలు పామర్తి మధు, చుంద్రు వెంకటరావు చౌదరి,గుబ్బల శ్రీనివాస్, జిమ్ కోచ్ రమణ,పరసవేది లక్ష్మణరావు, బాబ్జి, పెంట పాటి అన్నవరం,బలుసు శ్రీనివాస్ చౌదరి,తాడాల సత్య నారాయణ,కూడ్రపు శ్రీనివాస్, ధనలక్ష్మి,పోతంశెట్టి రామ కృష్ణ, మహమ్మద్ ఆల్తాఫ్,పేర్రాజు పంతులు వారి కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను కాదు దమ్ముంటే మమ్మల్ని అరెస్టు చేయండి

- జైల్ బరో కార్యక్రమంలో కార్మిక, ప్రజా సంఘాలు
- అరెస్టులకు వెనకాడం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాల్సిందే




**భీమవరం, జనవరి 9 (శ్రీచక్ర) :**


అంగన్వాడీలపై తాళాలు బద్దలు కొట్టడం, బెదిరింపులు చేయడం, యస్మ ప్రయోగించడం కాదు దమ్మంటే మమ్మల్ని అరెస్టు చేయండి అంటూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన జైలు భరో కార్యక్రమం మంగళవారం భీమవరంలో కొత్త బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రకాశం చౌకు చేరి అక్కడినుంచి ఆర్డిఓ ఆఫీస్ కు వెళ్లి ముట్టడించారు. అధికారులను ఆఫీసులో అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకున్నారు. అక్కడి నుంచి తాలూకా ఆఫీస్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం మొండిపట్టు వీడాలని, అంగన్వాడీలపై నిర్బంధాన్ని దాడులను ఆపాలని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జేఎన్వి గోపాలన్, కే రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ మహిళలనేది కూడా చూడకుండా గత 29 రోజులుగా అంగన్వాడీలను నడిరోడ్డు మీద నిలబెట్టిన ప్రభుత్వం బరితెగించి తాళాలు బద్దలు కొట్టడం బెదిరింపులకు దిగడం ఎస్మా వంటి చట్టాన్ని అడ్డదిడ్డంగా ఉపయోగించడం ప్రభుత్వం యొక్క డల్లతనాన్ని బయటపెడుతుందని అన్నారు. ఎన్నికల అప్పుడు మాత్రమే కార్మికులు ఉద్యోగులు ఈ ప్రభుత్వానికి అవసరమన్నట్టు, మిగతాకాలంలో ఎందుకూ పనికిరారు అన్నట్లు చూస్తున్న ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు. పాలకులు ఇప్పటికైనా తమ విధానాలను మార్చుకోవాలని, పనిచేసే వాళ్ళకి కనీస వేతనాలు, పని భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. అంగన్వాడీల సమస్యను, మున్సిపల్ కార్మికుల సమస్యలను, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐసిటియు మున్సిపల్ కార్మికులు, బజారు జట్టు కార్మికులు, రైస్ మిల్ కార్మికులు, అంగన్వాడి, ఆశ, విఓ ఏ, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘాలు తోపాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతుల సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వంటి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిల్కీస్ భాను నిందితులు జైలులో లొంగిపోవాలని భారతదేశ అత్యున్నత న్యాయస్థాన తీర్పుపై ముస్లిం జేఏసీ హర్షం

**భీమవరం, జనవరి 9 (శ్రీచక్ర) :**

2002లో గుజరాత్ అల్లర్లలో బిల్కీస్ భానుపై దుండగులు సామూహిక అత్యాచారం చేయడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను హత్య చేసిన వారి యొక్క శిక్షా కాలాన్ని తగ్గిస్తూ వారిని ముందస్తుగానే విడుదల చేసిన గుజరాత్ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తలుపులు తట్టిన బిల్కీస్ భానుకు దేశ అత్యున్నత న్యాయస్థానం అభయ హస్తం ఇచ్చి, ఇంకా దేశంలో న్యాయం మిగిలే ఉందని ఆశను కల్పించిందని, భీమవరం ముస్లిం జాయింట్ యాక్షన్ కమీటీ కన్వీనర్ ముహమ్మద్ సిద్ధీఖ్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పై భీమవరం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. రెండు వారాల్లోగా పదకొండు మంది నిందితులు కూడా జైలు అధికారుల ఎదుట బేషరతుగా లొంగిపోవాని తీర్పు ఇచ్చి సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ యొక్క గౌరవాన్ని కాపాడిందని, దీనితో న్యాయ వ్యవస్థపై దేశవాసుల నమ్మకం రెట్టింపు అయిందని అన్నారు. ఇటువంటి దుర్మార్గులకు సుప్రీంకోర్టు మళ్లీ కటకటాల్లోకి నెట్టి భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని నిలబెట్టినట్లయిందని భావిస్తూ, ఈ తీర్పును స్వాగతిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఇండెల లక్ష్మిరెడ్డి



**భీమవరం, జనవరి 9 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఇండెల లక్ష్మిరెడ్డి జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్ నందు మంగళవారం జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. సంబంధిత అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆహార కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లా పర్యటనకు వచ్చానని పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సివిల్ సప్లయిస్ గోడౌన్ ను, నరసాపురం మండలం రుస్తుంబాధలో మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, లింగబోయినచర్ల డాక్టరు బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి భోజన వసతి, శానిటేషన్, విద్యార్థిని, విద్యాలతో ముఖాముఖి నిర్వహించామని, సివిల్ సప్లయిస్ గోడౌన్ స్టాకు, రిజిస్టర్లు పరిశీలించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డికి రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఇండెల లక్ష్మిరెడ్డి వివరించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాద్, డియస్ వో యన్.సరోజ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటికి మైనార్టీ బీసీలు సై

- జనసేన, టీడీపీ అధినేతలను కలవనున్న మైనార్టీ బీసి నేతలు

**రామచంద్రపురం, జనవరి 9 (శ్రీచక్ర) :**



రానున్న ఎన్నికల్లో తమ డిమాండ్లు అంగీకరించకపోతే తామే స్వయంగా ఎన్నికల్లో పోటీకి సిద్ధమని రామచంద్రపురం మైనార్టీ బీసీ నేతలు ఉగ్రూతలూగుతున్నారు. ఈ మేరకు రామచంద్రపురం నియోజకవర్గ మైనార్టీ బీసీ సంఘం నేతలు సమావేశం జగన్నాయకుల పాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుండి మైనార్టీ బీసీ సంఘం తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి గా తెలుగుదేశం,జనసేన కూటమి తరపున మా మైనార్టీ బీసీ సంఘం నాయకులకు టిక్కెట్ ఇవ్వవలసిందిగా కోరడానికి త్వరలో తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేత లైన నారా చంద్రబాబు నాయుడు ,కొణెదల పవన్ కళ్యాణ్ ని కలిసి విన్నవించేందుకు ఆసంఘం సభ్యులు ఒకే తాటిపైకి వచ్చి ఒక తీర్మానం సైతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ బీసీ సంఘం అద్యక్షులు యాట్ల నాగేశ్వరరావు, కానీల వీరభద్రరావు, జనసేన నాయకులు పోతాబత్తుల విజయ్ కుమార్, సూదంశెట్టి గంగాధర్, వేమవరపు రాంబాబు, కొత్తపల్లి దుర్గా ప్రసాద్, అల్లక రాజు, కొండా రాజు, పచ్చిపాల వీర వెంకటరావు, బేసే పనస రాముడు, గంపల సోమరాజు, విజయ్ కుమార్, కుమార్ స్వామి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పబ్లిక్ స్కూల్లో అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి సంబరాలు





● ఆకట్టుకున్న చిన్ని కృష్ణుని వేషాదారణ

**రామచంద్రపురం, జనవరి 9 (శ్రీచక్ర) :**

రానున్న సంక్రాంతికి ముందస్తు సంబరాలు రామచంద్రపురంలో గల ప్రగతి పబ్లిక్ స్కూల్లో చిన్నారుల వేషదారణలతో అంబరాన్ని తాకి చూపరులను ఆకుట్టుకున్నాయి. ఈమేరకు మంగళవారం స్థానిక చల్లా వారి వీధిలో గల ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిన్నారుల ఆటపాటలతో, వేషధారణలతో సంక్రాంతి సంబరాలుఆస్కూలు యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. దీంతో ఇక్కడ ముందుగా భోగి మంటలు వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. కాగ కార్యక్రమంలో కృష్ణుని వేషాదారణ చూపరులను ఆకట్టుకుంది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ తోట రజిని మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను చిన్ననాటి నుండి చిన్నారులకు అలవాటు చేసే ప్రక్రియలో భాగంగానే ఈ సంక్రాంతి సంబరాలు ప్రారంభించామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంచార్జ్ వి.కళ్యాణ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విజ్ఞానంతో కూడిన ప్రాజెక్ట్ వర్క్ లు చేయించడం ద్వారా వారిలోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జి. రాంబాబు, సెక్రటరీ జి లీలావతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భీమవరం అడబాల చంద్రరావు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లో సంక్రాంతి సంబురాలు



**భీమవరం, జనవరి 9 (శ్రీచక్ర) :**

భీమవరం, సుంకర పెద్దయ్య వీధిలోని అడబాల చంద్రరావు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలను చిన్నారులతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భోగి మంటలు, బొమ్మల కొలువు, గాలిపటాల పోటీ, గొబ్బిళ్ళు, చిన్నారులకు భోగి పళ్ళు పోయడం, రంగవల్లులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న అరసవల్లి ఈశ్వరమ్మ వీర వెంకట ఆచారి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం ,విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా స్కూల్ ప్రధానోపాధ్యాయులు. మావుళ్ళమ్మ తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఎంతో అందంగా చిన్నారులకు సాంప్రదాయ దుస్తుల పోటీలు, భోగి మంటలు గొబ్బిల్లు బొమ్మల కొలువు, చిన్నారులకు భోగి పళ్ళు పోసే కార్యక్రమం ఏర్పాటుచేసి, పోటీలు నిర్వహస్తు ,మన సంస్కృతిని నిలబెడుతూ వస్తున్నారని, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అరసవల్లి సుబ్రహ్మణ్యం సౌజన్యంతో అందించిన బహుమతులు విజేతలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి శివాజీ వర్మ, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, ఉపాధ్యాయులు కనకదుర్గ ,పద్మ ,బోసు బాబు లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే తెలుగుదేశం లక్ష్యం

● డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



**కరప, జనవరి 9 (శ్రీచక్ర) :**

పేదల సంక్షేమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తాదని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు మంగళవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం స్వామి నగర్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను రిజిస్ట్రేషన్ చేసి ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తునిలో జరగబోయే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఓటమి భయంతో స్థానిక ఎమ్మెల్యేలను ఎంపీలను అటు ఇటు మారుస్తూ అయోమయంలో ఉందని ఐదు సంవత్సరాలు ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయకపోవడమే దీనికి గల కారణమని, పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా ప్రజాక్షేత్రంలో తిరగడానికి కూడా వైసిపి నాయకులు భయపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలన్నా, పేద ప్రజల కష్టాలు తీరాలన్నా చంద్రన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం, జనసేన పార్టీల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండా వినాయక్, ప్రసాద్, శివయ్య, చిన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించలే

**హైదరాబాద్, జనవరి9(శ్రీచక్ర) :**

ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. నేడు ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయామన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని.. సమీక్షించుకుని ముందుకు సాగుతామని తెలిపారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపించారు. కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద జనం విశ్వాసాన్ని కోల్పోయారు. నాటి లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉండదు. గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి ఇది రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద బీఆర్ఎస్ వత్తిడి తెస్తోంది' అని కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో నేతల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఓడి పోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

## ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష

● వైఎస్ఆర్సిపి నాయకులు వల్లం రెడ్డి నర్సారెడ్డి





**జలదంకి, జనవరి 9 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న దేయమని, ఏ నిరుపేద కూడా అనారోగ్యం పాలు కాకూడదు అన్నదే జగనన్న ఆశయమని చోడవరం వైఎస్ఆర్సిపి నాయకులువల్లం రెడ్డి నర్సారెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజల ముంగిటకే ఆరోగ్య సేవలు వచ్చాయన్నారు. గ్రామంలో సర్వే నిర్వహించి. అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తగిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారని ప్రతి నిరుపేద హర్షిస్తున్నారన్నారు. మంగళవారం చోడవరం సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం సర్పంచ్ వల్లం రెడ్డి సుబ్బమ్మ అధ్యక్షతన జరిగింది. నర్సారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలే కాకుండా ప్రజారంజక పాలన సాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత జగనన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రాలన్నీ జగనన్నపాలన పైనే దృష్టి పెట్టాయని, తీసుకొని జగనన్నను ఆదర్శంగా తీసుకొని ఆయా రాష్ట్రాల్లో పథకాలను అమలు చేయడానికి సిద్ధపడుతున్న అన్నారు . మరల జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో సింగయ్య,పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, వీఆర్వో మాలకొండయ్య, నాయకులు గుమ్మడి రమేష్, దేవదాసు, సచివాలయ సిబ్బంది, డాక్టర్ అమ్రిన్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పొగాకు పంట పరిశీలన



**మర్రిపాడు, జనవరి 9 (శ్రీచక్ర) :**

మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డ్ విలన్ కేంద్రం పరిధిలోని పొగాకు పంటలను పొగాకు బోర్డ్ సెక్రెటరీ శ్రీ వేణుగోపాల్ మరియు బోర్డ్ రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు సోమవారం నాడు డి.సి.పల్లి పొగాకు బోర్డును సందర్శించారు. వేలం కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను పొగాకు వేలం కేంద్రంలో ఏర్పాటు చేస్తుందని పొగాకు రైతుల అభివృద్ధికి అన్ని విధాల సహాయపడుతుందని తెలియజేశారు. పొగాకు పంటను మరియు పొగాకు క్యూరింగ్ ను పరిశీలించి పొగాకు రైతులకు తగు సూచనలు ఇచ్చారు. పొగాకు పంటలో సి.టి.అర్.ఐ సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదు మేరకే ఉపయోగించాలన్నారు. పక్వానికి వచ్చిన ఆకును మాత్రమే రెల్చవలెను,ఆకు అల్లేటప్పుడు తప్పకుండా తార్పాలిన్ పట్టలను వెయ్యాలని క్యూరింగ్ చేసేటప్పుడు తప్పకుండా క్యూరో మీటర్ ని వాడాలని, బ్యారన్ లొఎక్కువ కర్రలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనితెలియజేశారు. రసాయన ఎరువులను వీలైనంత తగ్గించుకొని పచ్చి రొట్ట, పశువుల ఎరువులను వాడుకోవాలని. రైతులకు ఎచ్.డి.పి.ఇ లింకు పైపులను సబ్సిడీతో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి జి రాజశేఖర్ గారు బోర్డ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

**జలదంకి, జనవరి 9 (శ్రీచక్ర) :**

జగనన్న మా జాబ్ క్యాలెండర్ ఎక్కడ అంటూ బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో విజయవాడ జింఖానా గ్రౌండ్ లో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణతో పాటు జలదంకి గ్రామానికి చెందిన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి కూడా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. రెండో రోజు కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరానికి పలువురు రాజకీయ నేతలు, విద్యార్థులు సభాస్థలికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతానన్న జగన్ హామీ సిఎం అయ్యాక ఏమైందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రాష్ట్ర యువతను పూర్తిగా విస్మరించారని, రాష్ట్రంలో యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, యువత భవిష్యత్తును తాడేపల్లి ప్యాలెస్ నుంచి నాశనం చేశారని, ముఖ్యమంత్రికి రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతుంటే కనబడటం లేదా అని




ఆయన జగన్ ను ప్రశ్నించారు. డిఎస్ సి లకు నోటిఫికేషన్ లు ఇవ్వలేదని, చదువుకున్న యువత వయో పరిమితి దాటి నిరుద్యోగంతో మగ్గుతున్నారని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వమంటే వాటిని డైవర్ట్ చేయడానికే ఆడుదాం ఆంధ్రా అంటు ఆటలు ఆడుతున్నారు. ప్రభుత్వం మెడలు వంచైనా జాబ్ క్యాలెండర్ సాధిస్తామని, ముఖ్యమంత్రి తక్షణమే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసేంతవరకు ఈ ఆమరణ నిరాహారదీక్ష కొనసాగుతుందని తెలిపారు.

# రాస్తా రాకో అంగన్‌వాడీ మున్సిపల్ కార్మికులు అరెస్ట్

**వెంకటగిరి, జనవరి 9 (శ్రీచక్ర) :**

అంగన్వాడి కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 29వ రోజుకు చేరింది. మున్సిపల్ కార్మికుల చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 15వ, రోజుకు చేరింది అంగన్వాడీ కార్మికులు మున్సిపల్ కార్మికులు కలిసి సిఐటియు ఆధ్వర్యంలో బంగారుపేట నుండి ర్యాలీగా బయలుదేరి రాపూరు క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేపట్టడం జరిగింది. వెంకటగిరి పోలీసులు సిఐటియు నాయకులను అంగన్వాడీ కార్మికులను మున్సిపల్ కార్మికులను అరెస్టు చేయడం జరిగింది. సొంత పూచి కత్తిపై మధ్యాహ్నం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏ భాస్కర్ చల్లా సుబ్బరాయులు, చంద్రశేఖర్ సిఐటియు అనుబంధ సంఘమైన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వెంకటగిరి ప్రాజెక్ట్ అధ్యక్షులు ఏ మంజుల మండల అధ్యక్షులు సుభాషిని జయంపు సెక్టార్ లీడర్ శ్యామల ,ఉమా ,జ్యోతి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు వెంకటగిరి పట్టణ కార్యదర్శి ఎస్ ప్రసాద్ అధ్యక్షులు టి సుబ్బయ్య మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంలోనూ ఎన్నికల తరువాత కూడా జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకి తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారని అన్నారు. గ్రాడ్యుటి అమలు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీల్ని అమలు చేయకపోగా సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఎస్మా చట్టం తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మున్సిపల్ కార్మికులకు గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల్ని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మిమ్మలందరినీ పర్మినెంట్ చేయకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా నిర్లక్ష్యం చేసిందని పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం పూర్తి అవుతున్న కూడా ఇంతవరకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయలేదని అన్నారు. పర్మినెంట్ చేయమని సమాన పనికి సమాన వేతనం ఇవ్వమని మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉంటే సమ్మె విచ్ఛిన్నానికి ఈ ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని అంగన్వాడీలకు మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలంటూ జైల్ బరో కార్యక్రమం జరిగిందని అన్నారు. ఎస్మా చట్టం ప్రయోగించినంత మాత్రాన అంగన్వాడీలు ఎవరు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఎస్మా



చట్టం అంటే అత్యవసర సేవలు చేస్తున్నటువంటి ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. జై లలిత ప్రభుత్వం కూడా ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి లక్ష డెబ్బై వేల మందిని విధుల్లో నుంచి తొలగించడం జరిగిందని అన్నారు. మళ్లీ సుప్రీంకోర్టు జోక్యంతో అందరూ విధుల్లోకి చేరడం జరిగిందని అన్నారు. కాబట్టి మీ తాటాకు చప్పులకు అంగన్వాడీలు ఎవరు భయపడరని అన్నారు. పట్టిన పట్టు అంగన్వాడీలు విడిచేది లేదని గత ప్రభుత్వాన్ని మెడలు వంచి విజయాలు సాధించిన చరిత్ర అంగన్వాడీలదని అన్నారు. అందుకే అంగన్వాడీలకు వీరనారీమణులు అనే బిరుదు కూడా ఉందని అన్నారు. 2016లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు పర్మినెంట్ వారిలాగా కనీసం వేతనం ,డి ఎ ఇతర అలవెన్సు ఇవ్వాలని తీర్పునివ్వడం జరిగిందని అన్నారు. అమలు చేయాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని సుప్రీంకోర్టు చెప్పడం జరిగిందని అన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా గౌరవించకుండా మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడీల పట్ల మున్సిపల్ కార్మికుల పట్ల ఇతర కార్మిక వర్గం పట్ల మొండిగా వ్యవహరించిన అనేక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేసిన చరిత్ర కార్మిక వర్గం దని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ఈ ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ అయిన చేయాలి, లేదా బేసిక్ అయినా ఇవ్వాలని అన్నారు. లేదంటే సమ్మె ఉధృతం అవుతుందని ఆందోళనలు ఉదృతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సుప్రియ, గీతా రాణి, నిర్మల మల్లీశ్వరి, సెక్టర్ లీడర్లు ప్రాజెక్టు లీడర్లు 200 మంది అంగన్వాడీ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సేవ చేయడం తమకు సంతృప్తికరంగా ఉంటుంది





- వృద్యాప్యంలోని వృద్దులకు ప్రభుత్వ పింఛన్ లాగే నెలకు వెయ్యి రూపాయలు ఆర్థికసాయం

**కోట, జనవరి 9 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య ఆధ్వర్యంలో వృద్ధులైన కటికాల.నారాయణకు వెయ్యి రూపాయలు,మరో వృద్ధురాలు మండె.మస్తానమ్మ లకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వారికి మంగళవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య మాట్లాడుతూ నెల్లూరు కి చెందిన ఓరుగంటి.ఫనేంద్ర కుమార్,నల్లగొండ జిల్లా నివాసి అమెరికాలో స్థిరపడ్డ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆ ఇద్దరి వృద్ధులకు ఆర్థిక సాయం అందించామని అన్నారు.కటికాల. నారాయణ కు ప్రతినెలా ఓరుగంటి.పనేంద్ర కుమార్ సహకారంతో వెయ్యి రూపాయలు చొప్పున రెండు వేల రూపాయలును అందజేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మరో వృద్ధురాలు మండె.మస్తానమ్మ కు అమెరికాలోని రాజశేఖర్ రెడ్డి వెయ్యి రూపాయలు సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంపులూరు.బాబురావు ఉన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి ఎక్కిన మయూరి శ్యామ్ యాదవ్

**గూడూరు రూరల్, జనవరి 9 (శ్రీచక్ర) :**



శ్రీకృష్ణ సేవాసమితి ద్వారా గూడూరు మరియు వివిధ ప్రాంతాలలో గత 15 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలును బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) నిర్వహిస్తున్నారు మయూరి శ్యామ్ యాదవ్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు ఇవ్వడం జరిగింది ప్రధానంగా విద్య వైద్యం తో పాటుగా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేయడం మరియు కరోనా సమయంలో విరివిగా సేవలందించిన కారణంగా ఈ అవార్డు ఆయన పొందడం జరిగింది. 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్' ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ అయినటువంటి డాక్టర్ చింతపట్ల వెంకటాచారి ఈ అవార్డును మయూరి శ్యామ్ యాదవ్ కు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మయూరి శ్యామ్ యాదవ్ తన సంతోషాన్ని తెలుపుతూ, రాబోయే రోజుల్లో కూడా నా శక్తి మేరకు సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు.

## జనం జగన్ ను నమ్మడం లేదు.. జగన్ తన ఎమ్మెల్యేలను నమ్మడం లేదు

- రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి

**గూడూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**



రా...కదలిరా' సభలకు వస్తున్న అశేష జనవాహినిని చూసి ఓర్వలేకనే జగన్ రెడ్డి, మంత్రులు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తంగి రాల సౌమ్య వారి కార్యాలయంలో మాట్లా డుతూ జగన్ 175 మందిని మార్చినా... వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చ లేరు.ఇక్కడే ఇల్లు కట్టుకున్నా... అమరావతే రాజధాని అన్నాడు,ఒక్క చాన్స్ అని ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చి మూడు ముక్క లాటతో నవ్వుల పాలు చేశాడు.ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి.. రాష్ట్రాన్ని కూల్చేశాడు. వ్యవసాయ శాఖను మూసేశారు హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడుధాన్యం రైతు దగా పడ్డాడు.మనం పట్టిసీమ కడితే కోపంతో దాన్ని పాడు పెట్టాడు,రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడు,ప్రాజెక్టులు కాదు కదా.. కనీసం కాలువల్లో పూడిక తీయని ప్రభుత్వం ఇది. ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు పెట్టుబడులు లేవు, అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత,బిసి, మైనారిటీ పథకాలు కట్ ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 100 కుపైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు, పన్నులు, పెట్రో ధరలు, బాదుడు, అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై ఈ 5 ఏళ్లలో 5 నుంచి రూ. 6 లక్షల భారం మోపాడు,అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారు.జగన్ పని అయిపోయింది. వైసీపీ 95% ప్రజా మద్దతు కోల్పోయింది. ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు ముక్త కంఠంతో ఎపి హేట్స్ జగన్ అంటున్నరన్నారు.

## టవర్ క్లాక్ సెంటర్లో రాస్తారోకో అడ్డుకున్న పోలీసులు

- సీపీఐ, సీపీఎం, సిఐటీయూ, ఏఐటీయూసీ నాయకుల అరెస్టు



**గూడూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

న్యాయమైన డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షలు మంగళవారం 29వ రోజుకు చేరుకున్నాయి. జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. 20 నిమిషాలపాటు ఇరువైపులా వాహనాలను నిలిపివేశారు. పట్టణ, రూరల్ సీఐలు హజరత్ బాబు, వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐలు, మహిళా పోలీసులు భారిగా మోహరించి రాస్తారోకో కార్యక్రమాన్ని భగ్నం చేశారు. దీంతో సీపీఎం సెంట్రల్ కార్యదర్శి జోగి శివ కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సీఐటీయూ నాయకులు బీవీ. రమణయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య రోడ్డుపై బైఠాయించి బస్సులు కదలనీకుండా అడ్డుకున్నారు. దీంతో సీఐ, ఎస్ఐలతోపాటు మహిళా పోలీసులు రంగంలో దిగి ఆందోళనకారులను ఈడ్చుకెళ్లి పోలీసు వాహనంలో ఎక్కించారు. స్టేషన్ కు తరలించి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో నాయకులు పామంజి మణి, సురేష్, అడపాల ప్రసాద్, శ్రీనివాసులు, ఇంద్రావతి, ప్రభావతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడిలో సస్య రక్షణ చర్యలు చేపట్టండి:ఆర్ రాధారాణి

**వరదయ్యపాలెం, జనవరి 9(శ్రీచక్ర) :**



మండలంలోని పాండురు గ్రామంలోని మామిడి తోటలను సత్యవేడు ఉధ్యాన శాఖ అధికారి ఆర్ రాధారాణి పరిశీలించారు. మామిడి తోటలలో పూత అన్ని చెట్లలో సమానంగా రావడానికి మరియు ఆడపూత శాతం పెంచడానికి పోటాషియం నైట్రేట్ (13.00.45)10 గ్రా ఒక లీటరు నీటికి మరియు బోరాన్ 2 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.తేన మంచు పురుగుల నివారణ కొసం బుప్రోఫెజిన్ ఒఎసిఫేట్ 1గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి లేదా వేప నూనె 1500 పిపియమ్ 3 మి.లీ.లేదా కానుగ నూనె10 మి.లీ.ఒక లీటరు నీటికి కలిపి చెట్ల మెదల్ల నుంచి చెట్టు మెత్తం తడిచేవిదంగా పిచికారి చేసుకోవాలి,అదేవిధంగా తెగుళ్ల నివారణ కోసం హెక్సాకోనజోల్ 2 మి.లీ.మాంకోజెబ్ 2.5 గ్రా ఒక లీటరు నీటికి చెట్ల మెదల్ల నుంచి చెట్టు మెత్తం తడిచేవిదంగా పిచికారి చేసుకోవాలి అని సత్యవేడు ఉధ్యాన శాఖ అధికారి ఆర్ రాధారాణి తెలిపారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు



**వెంకటగిరి, జనవరి 9 (శ్రీచక్ర) :**

వెంకటగిరిలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. దేవర సినిమా టీజర్ యూట్యూబ్ రికార్డ్ సృష్టించిందని చెప్పారు ఈ సందర్భంగా వెంకటగిరి నందమూరి అభిమానులు సంబరాలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందమూరి జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సుబ్బు, ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, వెంకటేష్, వెంకట సాయి, కిరణ్, గిరి, అనిల్, బాలాజీ, శివ, శశి, ఈశ్వర్, శీను, సుబ్రమణ్యం, హేమంత్, రమేష్ మరియు నందమూరి తారక రామారావు అభిమానుల పాల్గొన్నారు.

## మామిడి పూత దశలో అప్రమత్తంగా ఉండాలి

**బాలాయపల్లి, జనవరి 9 (శ్రీచక్ర) :**

మామిడి రైతులు పూత దశలో అప్రపంతంగా ఉంటే దిగుబడి అధికంగా వస్తుందని మండల ఉద్యానశాఖ అధికారి ఆనంద రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మామిడి రైతులకు పూత దశలో వచ్చే వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూత దశలో ఉన్నప్పుడు తేనె మంచు పురుగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు, మసి తెగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ పిచికారి చేయాలన్నారు. గోలి కాయ దశ నుంచి నిమ్మకాయ దశ వరకు తోడుము కుళ్ళు తెగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. డై నైట్ పురాన్, అజాక్సిస్ట్రోబిన్,టెబ్యూకోనోజల్, ట్రిప్లాక్సీ క్లోజింగ్ పిచికారి చేస్తే ఈ వ్యాధి నుంచి నివారణ చేయుచున్నారు. అంతేకాకుండా పది సంవత్సరాలు వయసు ఉన్న మామిడి చెట్లకు యూరియా ఒక కేజీ పొటాషియం 750 గ్రాములు భూమిలో వేసి ఫిబ్రవరి నెలలో నీళ్లు కట్టాలని తెలిపారు ఆయన వెంట రైతులు తతలు ఉన్నారు.



# సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా రూ. 19 లక్షలు తీసుకొస్తున్న వ్యక్తి అరెస్ట్

**గూడూరు రూరల్, జనవరి 9 (శ్రీచక్ర) :**

సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా 19 లక్షల రూపాయలను తీసుకువెళ్తున్న అరవింద్ కృష్ణ అనే వ్యక్తి అరెస్టు చేసి అతని వద్ద నుండి 19 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు మంగళవారం తిరుపతి జిల్లా గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని చిల్లకూరు పోలీస్ స్టేషన్లో డి ఎస్పి సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. చిల్లకూరు పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించిన మీడియా సమావేశంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదును మరియు అదుపులో తీసుకున్న వ్యక్తిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ క్రమంలో జాతీయ రహదారి చిల్లకూరు మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన తనిఖీల్లో అరవింద్ కృష్ణ అనే వ్యక్తి అన్ అకౌంటబుల్



నగదును తీసుకు వెళుతున్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.

# ప్రజలు ప్రభుత్వాసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలి

- నైపుణ్యత కలిగిన వైద్యులు ప్రభుత్వాసుపత్రిలో ఉండడం ప్రజలకు అదృష్టం
- 2 కోట్ల రూపాయలతో ఆధునికంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి
- గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు



**కోట, జనవరి 9 (శ్రీచక్ర) :**

ప్రజలందరూ ప్రభుత్వాసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట పట్టణంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని,ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు,కమిటీ సభ్యులు,స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అదేవిధంగా కోట పట్టణంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నూతన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మండల ప్రజలు ఎవరు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం లేదన్నారు. అత్యాధునిక పరికరాలతో,నిపుణులైన వైద్య బృందంచే,అన్ని పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,సహజ కాన్పులు,వివిధరకాల రక్త పరీక్షలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా అన్ని సౌకర్యాలతో అత్యుత్తమ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కోట, వాకాడు,చిట్టమూరు, తీరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తాహసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రూప,మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,నరమాల రమణయ్య, ఎంపిటీసీ షేక్.మొబీన్ భాషా,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీరామ్.గురుస్వామి ముదిరాజ్,చిట్టేడు సహకార సంఘం మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ ముదిరాజ్,విద్యార్థి విభాగం యువ నాయకులు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి9(శ్రీచక్ర) :**

రాజకీయ అవసరాల కోసం బీఆర్ఎస్ సర్కారు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన 33 జిల్లాల పునర్వ్యవస్థీకరణ దిశగా సర్కారు అడుగులు వేయనుంది. ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి నేరుగా ప్రకటించారు. దీంతో జిల్లాల సంఖ్య కుదింపు జరగనుంది. అందుకే కాంగ్రెస్ ఇన్ఛార్జిలను పాత పది ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా నియమించారు. అలాగే జిల్లాల, మండలాలు, రెవెన్యూ డివిజన్ల పునర్వ్యస్థీకరణ కోసం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో జరిగిన లోపాలను సవరించిన శాస్త్రీయంగా, పాలనా యోగ్యంగా ఏర్పాటు చేయనున్నది సిఎం రేవంత్ రెడ్డి సంకల్పం. ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం 23 జిల్లాలుండగా 10 జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ఆ తర్వాత రాజకీయ అవసరాలకు, సంబంధిత ప్రాంతంలో ఉన్న నాయకుల ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు బీఆర్ఎస్ సర్కారు 33 జిల్లాలను ఏర్పాటు చేసిందనే విమర్శలున్నాయి. పది జిల్లాల తెలంగాణ సీఎం కేసీఆర్ లక్కీ నంబర్ 6 వచ్చేలా 33 జిల్లాలుగా మార్చరనే విమర్శల నేపథ్యంలో శాస్త్రీయంగా పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేసే రీ ఆర్గనైజేషన్ లో ఎన్ని జిల్లాలవుతాయనేది చర్చనీయాంగా మారింది. ఏపీలో మాదిరిగా పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చుతారా..? మరేదైనా శాస్త్రీయ పద్ధతిని ప్రామాణికంగా తీసుకొని జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తారా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.గతంలో 37 రెవెన్యూ డివిజన్లుండగా వాటిని 74కు మార్చింది. 464 మండలాలను 607కు పెంచింది. మండలాల ఏర్పాటులో ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని అవలంబించలేదనే విమర్శలున్నాయి. నాలుగైదు గ్రామాలతో కూడిన మండలాలు సైతం ఉండటం అప్పట్లో అనేక విమర్శలకు తావిచ్చింది. ఒకటిన్నర, రెండు నియోజకవర్గాలతో జిల్లాల ఏర్పాటుపైనా విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో అప్పట్లో ఉన్న ఇన్ చార్జి మంత్రుల వ్యవస్థను కూడా బీఆర్ఎస్ సర్కారు నిర్వీర్యం చేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఒక జిల్లా అన్నట్టుగా తయారైంది. జిల్లా పరిషత్ మీటింగ్ జరిగినా, జిల్లా సమీక్షా సమావేశాలు జరిగినా వాటికి ప్రాధాన్యం లేకుండా పోయింది.

# బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడి వ్యూహం !

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక..ముగియక ముందు ప్రజలకు మాత్రం ఒకటి బాగా అర్థమయ్యింది. అదేంటంటే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని. ఇప్పుడు అవే సంకేతాలు కొనసాగిస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడమో లేదా..కలసి అవగాహనతో ముందుకు వెళ్లడమో చేస్తాయని ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణాది నుంచి అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి పట్టుదలగా ఉంది. తెలంగాణలో గత ఎన్నికల్లో నాలుగు సీట్లు దక్కాయి. ఇప్పుడు పరిస్థితుల్లో ఆ నాలుగు దక్కుతాయా అన్నది అనుమానంగా ఉంది. ఎందుకంటే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురు బిజెపి ఎంపిలు ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో నాలుగు దక్కడం కష్టంగానే ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఎపిలో ఒక్కటంటే ఒక్కసీటు లేదు. అక్కడా కనీసం ఒకటిరెండు సీట్లయినా సాధించాలన్న పట్టుదల తో ఉంది. ఈ క్రమంలో పొత్తులుంటేనే గెలుస్తారు. మరోవైపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దూకుడుమీదుంది. ప్రజల్లో మంచి మార్కులు కొట్టేస్తోంది. ఒక్కో హామిని చక్కబెట్టుకుంటూనే.. గత ప్రభుత్వ అవినీతిని తవ్వి తీస్తోంది. దీనిపై విపక్ష బిఆర్ఎస్, బిజెపుల స్పందన చూస్తుంటే..ఈ రెండు పార్టీల మధ్య అవగాహనను అర్థం చేసుకోవచ్చు. అధికారం కోల్పోయిన అక్కసులో బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అలాగే పరోక్షంగా బిఆర్ఎస్‌ను సమర్థిస్తూ బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి ఈ రెండు పార్టీలు ఒక్కటేనని, వాటి మధ్య అవగాహన ఉందన్న ప్రచారం బలంగా సాగుతోంది. మరోమారు ప్రధానిగా మోడీ అధికారం దక్కించుకోవాలన్నా..బిజెపి కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలన్నా ఎక్కువ ఎంపి సీట్లు దక్షిణాది నుంచి దక్కించుకోవాల్సి ఉంటుంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో డిఎంకె, కేరళలో ఎల్‌డిఎఫ్ అధికారంలో ఉంది. ఎపిలో వైసిపి ఉంది. వైసిపితోనూ ఇపపటి వరకు అవగాహన ఉంది. నిజానికి తెలంగాణలోనే బిజెపి బలంగా ఉంది. కానీ మొన్నటి ఎన్నికల్లో వేసిన తప్పటడుగు వల్ల ఇప్పుడు బిజెపికి అంతగా పట్టులేకుండా పోయింది. ఒకవేళ బిఆర్ఎస్‌తో అంట కాగితే నాలుగు కాదుకదా ఒక్క సీటు కూడా రాదన్న విశ్లేషణలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన వ్యూహాలు ఉన్నాయి. అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. అందుకే అధికారంలో ఉన్నందున కాంగ్రెస్‌ను కట్టడి చేయడానికి బీఆర్ఎస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. విడివిడిగా చేస్తే కాంగ్రెస్‌దే పైచేయి అవుతుందని అనుకుంటు న్నారు. కలసికట్టుగా చేస్తే.. కాంగ్రెస్‌ను తక్కువ స్థానాలకే పరిమితం చేయవచ్చన్న ఆలోచన కూడా ఉన్నట్లు ఉంది. అయితే కలసి పోటీ చేస్తే లాభం కన్నా బిజెపికి నష్టమే ఎక్కువని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అలా జరిగితే బిఆర్ఎస్ పాపాలను బిజెపి సమర్థించినట్లుగా అవుతుంది. అప్పుడు కాంగ్రెస్ మరింత వాడిగా ఈ రెండు పార్టీల వ్యవహారాన్ని ప్రజల్లో తూర్పారబట్టే అవకాశం ఉంటుంది. బలహీనంగా ఉన్న చోట్ల ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడం బీజేపీ వ్యూహం. ఎపిలోనూ జనసేన, టిడిపిలతో కలసి పోవడం ద్వారా కొన్ని ఎంపి సీట్లు గెలుచుకోవాలన్న ప్లాన్ చేస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం లోక్‌సభ ఎన్నికల్లో బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నది. ఒకటి ఎన్నడూ గెలువని స్థానాలను దక్కించు కోవడం. రెండోది కాంగ్రెస్ పక్కాగా గెలిచే చోట తమకు అవకాశం లేకపోతే ప్రాంతీయపార్టీలను కలుపుకుని అక్కడ కాంగ్రెస్ గెలువకుండా చూడటం. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్న చోట బిఆర్ఎస్‌ను సమర్థించడం కోసం ప్రయత్నాలు చేస్తుందన్న ప్రచారం కూడా ఉంది. నిజానికి అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్య. పార్లమెంటులో గణనీయంగా సీట్లు గెలిస్తేనే బిఆర్ఎస్ మనుగడ సాధ్యం. ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ నిరాశ నిస్పృహలో ఉన్నది. పార్టీని నిలబెట్టుకోవడం పెద్ద సమస్య అన్నది బీఆర్ఎస్ ముఖ్య నేతల్లో ఉన్న ఆందోళన. ఎందుకంటే నేతలు మెల్లగా జారుకుంటున్నారు. నల్లగొండ మున్సిపాలిటీ జారిపోయింది. అవినీతి కేసులు తరుముకుని వస్తున్నాయి. అందుకే కేటీఆర్ స్వయంగా బీజేపీతో పొత్తుల కోసం సంప్రదింపులు ప్రారంభించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకపోతే అధికారం కోల్పోవడాన్ని కెటిఆర్ జీర్ణించుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ బొటా బొటి మెజార్టీతో ఉందని ..దాన్ఇన ఎలాగైనా దెబ్బతీయవచ్చన్న దురాలోచనలో ఉన్నట్లు వారి ప్రసంగాల ను, విమర్శలను బట్టి అర్థం అవుతోంది. బీఆర్ఎస్ ఇప్పుడు ఏకపక్షంగా లోక్‌సభ సీట్లను గెల్చుకునే అవకాశం లేదు. మొన్నటి ఫలితాల ప్రకారం చూసినా రెండు,మూడు సీట్లు గెల్చుకోవడం కూడా కష్టమే. లోక్‌సభ ఎన్నికల నాటికి పరిస్థితి మరింత దిగజారి.. కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యే పోరుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. అందుకే ఏదో బిజెపితో కలవాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న రాజకీయ పరిణామాలు, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు జాగ్రత్తగా గమనిస్తే రెండుపార్టీల టార్గెట్ కాంగ్రెస్ పార్టీనే అన్నది స్పష్టమవుతున్నది. రాజకీయాల్లో శాశ్వత శతృవులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు అన్నది నానుడి. లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలకు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీనే. అందుకే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోవడానికి ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తా యనడంలో సందేహం లేదు. అయితే నేరుగా పొత్తులు పెట్టుకుంటే.. రెండు పార్టీలు నష్టపోతాయి. పరోక్షం గా సహకరించుకుంటే.. ఫలితాలు అనుకున్నట్లుగా వస్తాయన్న నమ్మకం కూడా లేదు. కనుక కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టేందుకు అవసరమైన వ్యూహంలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. ఇందులో భాగంగానే ఎపిలో కూడా బిజెపి పొత్తులకు తహతహలాడుతోంది. అక్కడ జనసేన, టిడిపి కూటమిలతో కలిసి పోవడం ద్వారా ఎంపి సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తోంది.

# అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం

- డీఎస్పీ ఎం. రాజగోపాల్ రెడ్డి



**గూడూరు, జనవరి 9 (శ్రీచక్ర) :**

రౌడీ షీటర్లు అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని గూడూరు డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో గూడూరు, చిల్లకూరు మండలాల రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీయిజానికి పాల్పడితే ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు రద్దవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐలు మనోజ్ కుమార్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# ఈవీఎంలపై పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవగాహన



**వరదయ్యపాలెం, జనవరి9 (శ్రీచక్ర) :**

సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండలంలోని పాండూరు ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఉన్న పోలింగ్ బూత్ నంబర్ 70 వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై ఓటర్లకు అవగాహన కల్పించిన వరదయ్యపాలెం ఎన్నికల అధికారి పి వేణుగోపాల్. మంగళవారం ఉదయం ఓటర్లు ఈవీఎంలలో మోడల్ ఓటింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించిన ఎన్నికల అధికారి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జూనియర్ సహాయకులు మల్లికార్జున శర్మ విలేజ్ పోలీస్ వీ జే ఆర్ పీటర్స్ గ్రామ ఓటర్లు వి బాబు ఎన్ సురేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా ఫాతిమాబీ షేక్ జయంతి వేడుకలు




**గూడూరు, జనవరి9 (శ్రీచక్ర) :**

గూడూరు : దేశంలో ఆనాడు పూలే దంపతులకు అండగా ఫాతిమా షేక్ బాలికా విద్యను ప్రోత్సహించడం వలనే నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడుతున్నారని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర అన్నారు. మంగళవారం గూడూరులోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ఫాతిమా షేక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 శతాబ్దంలో కుడా మహిళలపై వివక్ష ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ ప్రజలమీద అనేక రకాల వివక్షను చూస్తున్నామన్నారు. 170 ఏళ్ల క్రితం మనువాద ఆధిపత్య కులాల వివక్ష ఏ స్థాయిలో ఉంటుందో ఊహించవచ్చన్నారు. ఆ పరిస్థితులలో మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బా పూలే ఈ వివక్షపై ఉధృతమైన పోరాటాలు చేస్తున్నతరుణంలో మనువాదులు పూలే కుటుంబాన్ని వెలివేశాయన్నారు. ఫాతిమా షేక్ కుటుంబం వారికి పూలే దంపతులకు ఆశ్రయం కల్పించిందన్నారు. వారితోకలిసి ఫాతిమా వివక్షపై, ముఖ్యంగా మహిళల చదువులకోసం పోరాటాలు చేశారన్నారు. సావిత్రి, ఫాతిమా విద్యా బోధనకు వెళుతున్నప్పుడు మనువాదులు వారిపై బురద, పేడ నీళ్లు పోశారన్నారు. అయినా బెదిరిపోకుండా ఒకచీర అదనంగా పెట్టుకొని వెళ్లి చదువు చెప్పారన్నారు. సావిత్రి బాయి చేసిన ప్రతి కార్యక్రమంలో ఫాతిమా పాత్ర ఉందన్నారు. ఫాతిమాను సావిత్రి అమితంగా ఇష్టపడేవారన్నారు. భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రి బాయిపూలే అయితే, మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ అన్నారు. అనంతరం పంచాయతీ నుండి పార్లమెంట్ వరకూ,, అనే కార్యక్రమంలో ఢిల్లీ వెళ్లి పార్లమెంట్ లో తన వాణిని వినిపించిన యునైటెడ్ ఫోరమ్ లో జిల్లా అధ్యక్షురాలు రాపూరుకు చెందిన ఆరిఫాని ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు శ్రీ డేగా రవిరాఘవేంద్ర, ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాకాని వెంకటేశ్వర్లు, వెర్రి చంచయ్య, గుడూరు గోపాల్, అరుణమ్మ, మణి,అయ్యప్ప, సిద్ధవరం సభ్యులు పాల్గొన్నారు.

# డెవిల్ కలెక్షన్స్ వీక్

నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా 'డెవిల్' గతనెల విడుదలైంది. ఈ సినిమాకి చెప్పుకోదగ్గ రివ్యూస్ మాత్రం రాలేదనే చెప్పాలి. ఈ సినిమా కొంచెం వివాదంలో కూడా వుండింది. సంక్రాంతికి కొత్త సినిమాలు విడుదలవుతుండంతో ఇక డెవిల్‌కు కలెక్షన్లు కష్టమేనని అంటున్నారు. ముందుగా నవీన్ మేడారం ఈ సినిమాకి దర్శకుడు, కానీ మధ్యలో ఈ సినిమాకి తనే దర్శకత్వం చేశానని నిర్మాత అభిషేక్ నామ చెప్పారు. అందుకని దర్శకుడిగా అభిషేక్ నామ పేరు వేసుకున్నారు. ఈ సినిమా విడుదలకి ముందు రోజు నవీన్ మేడారం ఈ 'డెవిల్' సినిమా గురించి ఒక పెద్ద లేఖని తన సామజిక మాధ్యమంలో పెట్టారు కూడా.ఇలా ఒక వివాదంలో విడుదలైన ఈ సినిమా కథ 1945 సంవత్సరం ప్రాంతంలో జరిగిన కథ. ఈ సినిమాకి నిర్మాత అభిషేక్ నామ చాలా ఖర్చు పెట్టారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. సుమారు రూ.40 కోట్లకి పైగానే ఖర్చు పెట్టారని అంటున్నారు, మరి అది ఎంతవరకు నిజమనేది నిర్మాతకు తెలియాలి. కానీ ఇది పీరియడ్ డ్రామా కథ కాబట్టి, ఒక్కో సన్నివేశం చూస్తూ ఉంటే ఈ సినిమాకి బాగానే ఖర్చు పెట్టినట్టుగా కనపడుతోంది. కళ్యాణ్ రామ్ పక్కన సంయుక్త కథానాయికగా నటించగా, ఇందులో మాళవిక నాయర్ ఇంకో ముఖ్య పాత్రలో కనపడింది. కళ్యాణ్ రామ్ ఒక గూఢచారిగా నటించిన ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు కనపడతారు. అయితే వారం రోజులకి ఈ సినిమా షేర్ రూ.10 కోట్లు మాత్రమే కలెక్టు చేసిందని, ఇంకా రూ.10 కోట్లకి పైగా వస్తేనే ఈ సినిమాకి బ్రేక్ ఈవెన్ అవుతుందని ట్రేడ్ అనలిస్ట్సు అంటున్నారు. అయితే అది చాలా కష్టమని కూడా చెపుతున్నారు.



## 17న సురేశ్ గోపి కూతురు పెళ్లి


### హాజరు కానున్న ప్రధాని మోడీ



మలయాళం నటుడు, రాజ్యసభ మాజీ ఎంపీ సురేశ్ గోపి కూతురు భాగ్య పెళ్లి ఈ నెల 17వ తేదీన జరగనున్నది. ఆ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. గురువయూర్ ఆలయంలో ఆ పెళ్లి జరగనున్నది. ఆ రోజు ఉదయం 8 గంటలకు గుడిలో దైవ దర్శనం తర్వాత ప్రధాని మోదీ అక్కడే జరగనున్న వివాహ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మళ్లీ కొచ్చి చేరుకుంటారు. ఇప్పటికే ఆలయం వద్ద సెక్యూర్టీ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఆ రోజున పెళ్లికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమిత్ షా రాకపై కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో సెక్యూర్టీ ఏర్పాట్లు జరగనున్నట్లు అధికారులు చెప్పారు. త్రిసూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా నటుడు సురేశ్ గోపి ఈసారి బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేశ్ గోపి కూతురు భాగ్య.. వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ను గురువాయూర్ ఆలయంలో పెళ్లి చేసుకోనున్నది. జనవరి 20వ తేదీన తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో రిసెప్షన్ జరుగుతుంది.

# గుంటూరు కారం మూవీ టిక్కెట్స్ పెంచుకోవచ్చు

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' నిత్యం వార్తల్లో వుంటోంది. ఆ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జనవరి 6న హైదరాబాదులోని యూసుఫ్ గూడ, పోలీసు గ్రౌండ్స్ లో జరగాల్సి ఉండాగా, ఆ వేడుకకి పోలీసు అధికారుల అనుమతి లేకపోవటంతో రద్దు చేశారు. ఇప్పుడు ఆ వేడుక గుంటూరులో చేపట్టారు. అలాగే ఆ సినిమాకి తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోస్ కి అనుమతి ఇస్తుందా, ఇవ్వదా అనే సందేహం కూడా మహేష్ బాబు అభిమానుల్లో చోటుచేసుకుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఒక జీఓ ని విడుదల చేసింది. అందులో 'గుంటూరు కారం' సినిమాకి మొదటి వారం టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇచ్చినట్టుగా పేర్కొంది. మల్టీప్లెక్స్ లో రూ. 100 రూపాయలు, సింగిల్ థియేటర్స్ లో రూ. 65 రూపాయలు పెంచుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టుగా ఆ జీవోలో వుంది. అలాగే ఈ సినిమా విడుదలైన అన్ని థియేటర్స్ లో ఒక ఉదయం 4 గంటల నుండి ఆటలు వేసుకోవచ్చు అని ప్రభుత్వం జీవోలో చెప్పింది. ఈ అదనపు ఆట మొదటి వారానికి మాత్రమే వర్తిస్తుందని చెప్పిం





# మహానటి విడుదలైన రోజే కల్కి

### తేదీని ఖారు చేసిన మూవీ మేకర్స్

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్ 'కల్కి 2989 ఏడీ' విడుదల తేదీ ఖరారు చేశారని తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి క్లాసిక్ ఫిల్మ్ రిలీజ్ రోజే ఆ సినిమా థియేటర్లలోకి రానుందని సమాచారం. మే 9, 2024లో 'కల్కి' సినిమాను విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సన్నాహాలు చేస్తోందని ఫిల్మ్ నగర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజే ఎందుకు? స్పెషాలిటీ ఏమిటి? అంటే... చిరంజీవి, శ్రీదేవి జంటగా వైజయంతి మూవీస్ ప్రొడ్యూస్ చేసిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఆ రోజే విడుదల అయ్యింది. మే 9కి, 'కల్కి' సినిమాకు మరొక అనుబంధం ఏమిటంటే... దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వం వహించిన సావిత్రి బయోపిక్ 'మహానటి' విడుదలైనది కూడా ఆ రోజే. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. దర్శక, నిర్మాతలకు బాగా కలిసి వచ్చిన రోజు కావడంతో మే 9న 'కల్కి'ని కూడా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'కల్కి 2989 ఏడీ'. ఈ చిత్రాన్ని రూ. 400 కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కిస్తున్నట్లు టాలీవుడ్ టాక్. తొలుత ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే... ప్రభాస్ 'సలార్' డిసెంబర్ 23న థియేటర్లలోకి వచ్చింది. ఆ

సినిమా విడుదల తేదీ వెల్లడించిన సమయంలో సంక్రాంతికి విడుదల కాదని ప్రేక్షకులకు సైతం అర్థమైంది. వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రభాస్, దీపిక జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. తెలుగులో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'లోఫర్'... హిందీలో 'ఎంఎస్ ధోని', 'బాఘీ 2', 'భారత్', 'ఏక్ విలన్ రిటర్న్సు' సినిమాలు చేసిన దిశా పటానీ కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెది సెకండ్ హీరోయిన్ రోల్ అని టాక్. భారతీయ చిత్ర పరిశ్రమలో లెజెండరీ హీరోలు బిగ్ బి అమితాబ్ బచ్చన్, లోక నాయకుడు కమల్ హాసన్ సైతం 'కల్కి 2989 ఏడీ' సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్ విలన్ రోల్ చేస్తున్నారని సమాచారం. అయితే... ఆ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించలేదు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**